ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 02, ఏప్రిల్ 2026 16 పేజీలు



# ప్రజల వద్దకే.. పాలన

## నేడే గ్రామసభలు, వార్డు సభల నిర్వహణ

- పండుగ వాతావరణంలో నిర్వహించాలని అధికారుల ఆదేశం
- ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలనే ఉద్దేశంతోనే సభలు
- ప్రభుత్వ పథకాలపై ప్రజాభి సేకరణ
- సభల నిర్వహణకు ఏర్పాట్లు చేసిన అధికారులు
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగానే గ్రామ సభల నిర్వహణ

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు పూర్తవుతుంది.. రేవంత్ రెడ్డి తన పాలనలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారు. వీటిలో గత ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలలో కొన్ని పథకాలు ఉండగా మరికొన్నింటిని రానున్న రోజుల్లో అమలు చేస్తామని పాలకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గత నెల రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసు కుంది. 99 రోజులపాటు ఒక ప్రణాళిక బద్ధంగా ప్రజల్లోకి వెళ్లేందుకు నిర్ణయించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే పేరుతో 99 రోజులు వివిధ కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వం ఒక టైం టేబుల్‌ను ఏర్పాటు చేసి అమలు చేస్తుంది. దీని కొరకు ప్రత్యేకంగా నిధులను కూడా కేటాయించారు. 99 రోజుల్లో ఏ రోజు ఏ పనులు చేపట్టాలి, వాటికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను ఇప్పటికే రూపొందించారు. దీనిలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రాష్టం లోని అన్ని ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో, అన్ని మునిసిపాలిటీ, కార్పొరేషన్ వార్డులలో సభలను నిర్వహిస్తున్నారు . ఈ సభలకు ప్రత్యేక పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఇప్పటికే ఉన్నత స్థాయి అధికారులు తమ సిబ్బందిని ఆదేశించి ఉన్నారు. దీనిలో భాగంగా గురువారం జరిగే



2వ పేజీలో...



2వ పేజీలో...

# అంచనా ప్రతిపాదనలు సంపూర్ణంగా .. వెల్లడించాలి

- వెంగళరావుసాగర్ పునరుద్ధరణలో సవాలక్ష సందేహాలు
- ఏ విభాగానికి ఎంతెంత కేటాయించారో
- రోజుకో మలుపు తిరుగుతున్న వ్యవహారం

**అశ్వారావుపేట/చంద్రుగొండ/ప్రభాతవార్త :** వెంగళరావు సాగర్ పునరుద్ధరణ కోసం ప్రభుత్వం ఏకంగా రూ.33 కోట్ల పైచిలుకు నిధులను కేటాయించడంతో అందరి చూపూ దీనిమీదే. ప్రత్యేకించి కొందరు ఆయకట్టు రైతులు., మత్స్య సంఘ నాయకులు క్వాలిటీమీద అనేక అనుమానాలు వ్యక్తం చేస్తుండటంతో వ్యవహారం రాష్ట్రస్థాయికి చేరి చర్చనీయాంశమైంది. అనుమానాలూ..ఆరోపణలూ సాధారణం. ఇప్పటిదాకా పూర్తయిన 40శాతానికి పైగా కాంక్రీట్ పోర్షన్లో ఫలానా లోపం ఉన్నదని ఎవ్వరూ చెప్పలేరు.

క్వాలిటీ కంట్రోల్ విభాగం వచ్చి వారి పద్ధతిలో పరిశీలనా పరిశోధనా చిత్తశుద్ధితో చేసి.,ఆ వివరాలను బహిర్గతం చేస్తే తప్ప దీనిగురించి ఇతిమిద్ధంగా మాట్లాడే అవకాశం ఎవ్వరికీ ఉండదు. ఐతే ఈ సాగర్ పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ ప్రతి ప్రభాతవార్త వద్ద ఉన్నది. దీన్లో ఇంజనీర్లు పొందుపరచిన కాంపొనెంట్ వివరాలను సమగ్రంగా అర్థం చేసుకుంటే తప్ప కొంతయినా అవగాహన కలుగదు. అదేమిటో పరిశీలిద్దాం.

**డిటైల్డ్ ఎస్టిమేషన్ అవసరం :**

సీరియల్ నెంబర్ 1 లో ఎర్త్‌వర్క్‌కి క్యూబిక్‌మీటర్‌కి రూ.124 ఇవ్వగా 139448 క్యూబిక్‌మీటర్ల తవ్వకానికి రూ.ఒక కోటి 72లక్షల 91వేల 526 కేటాయించారు. నెంబర్ 2 లో



2వ పేజీలో...

# ఏసీబీ దెబ్బకుమున్సిపాలిటీలో.. అలజడి

- 22 కోట్లు బకాయిలపై సందేహాలు
- రాష్ట్రస్థాయిలో మార్మోగుతున్న సత్తుపల్లి
- ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఏసీబీ బృందం

**సత్తుపల్లి, ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీలో ఖమ్మం రేంజి యాంటీ కరప్షన్ బ్యూరో ఏసీబీ డి.ఎస్.పి వై రమేష్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులు గల బృందం మంగళవారం నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు దాదాపు 16 గంటల పాటు ఆకస్మికంగా దాడులు జరిపి ఆర్థికపరమైన రికార్డులుతో పాటు వివిధ రకాలరికార్డులను పరిశీలించడంతో మున్సిపాలిటీలో అలజడి నెలకొంది. 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీకి రావలసిన 22 కోట్ల 23 లక్షల 25 వేల 204 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, ఏడు కోట్ల 99 లక్షల 23 వేల 655 రూపాయలే వసూలు అయినట్లు రికార్డులు చెప్తుండగా, మిగతా 14 కోట్ల 23 లక్షల 51 వేల 549 రూపాయలు విషయంలో ఆర్థిక సంవత్సరం పూర్తి అయిన ఆ లెక్కలు చూపించకపోయేటప్పటికి ఆ నిధులు వసూలు అయ్యాయా, అయితే ఆ నిధులు ఏమయ్యాయి లేదా వసూలు కాలేదా అనేది ఏసీబీ బృందానికి రికార్డులు పరిశీలనలో అనుమానాలు వ్యక్తం అయ్యాయి. రాష్ట్ర స్థాయిలోపెద్దమున్సిపాలిటీగా సత్తుపల్లి పేరు పొందడంతో ఈ మున్సిపాలిటీల్లో ఆర్థిక లావాదేవీలు విషయంలో ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ 18 మంది బృందం వచ్చి18 గంటలపాటుబృందంసోదాలు చేయటం రాష్ట్ర స్థాయిలోనే సత్తుపల్లి

## ప్రజల వద్దకే పాలన

### మొదటి పేజీ తరువాయి..

గ్రామసభల కార్యక్రమంలో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు...

**పండుగ వాతావరణంలో గ్రామ సభలు...**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహించనున్నారు. ఈ గ్రామసభల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులను వివిధ గ్రామ పంచాయతీలలో నిర్వహించే గ్రామ సభలలో పాల్గొనాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. వారితోపాటు మండల ప్రత్యేక అధికారులు గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రజాప్రతినిధులందరూ గ్రామసభలో పాల్గొనే విధంగా ఆహ్వాన పత్రికలను ముద్రించి ఇప్పటికే వారికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి గత రెండున్నర సంవత్సరాల కాలంలో అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన ప్రింటెడ్ మెటీరియల్‌ను ప్రజలకు అందించనున్నారు. వాటితో పాటు అభయహస్తం గ్యారెంటీ పథకాలు, సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డులు లాంటి అనేక పథకాల కు సంబంధించిన వివరాలను గ్రామసభలలో ప్రజల ముందు వినిపించాలని అధికారులు ఆదేశించారు. పండుగ వాతావరణంలో గ్రామసభలు జరగాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామ సభలో ఎల్ఈడి స్క్రీన్, సౌండ్ సిస్టం, స్టేజీ డెకరేషన్ తో ఏర్పాట్లు పూర్తి చేశారు.

**రాష్ట్ర గీతంతో గ్రామసభ ప్రారంభం....**

తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించనున్న గ్రామ సభలను తెలంగాణ గీతంతో ప్రారంభించనున్నారు.

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపిస్తారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతోపాటు వివిధ సంక్షేమ పథకాల లబ్దిదారుల వివరాలను తెలియజేస్తారు. వీటితోపాటు లబ్దిదారుల అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకుంటారు. ఈ గ్రామ సభలో సంబంధిత ప్రజాప్రతినిధుల ఉపన్యాసాలు, సందేశాలు ఉంటాయి. ఈ గ్రామ సభల నిర్వహణకు ప్రతి గ్రామానికి నిధులను అందజేశారు.

## అంచనా ప్రతిపాదనలు సంపూర్ణంగా వెల్లడించాలి

### మొదటి పేజీ తరువాయి..

మెటీరియల్ మిషన్ లేబర్ కాంపొనెంట్ కింద క్యూబిక్‌కి రూ.115.70 చొప్పున 16350 లకు రూ.18లక్షల 91వేల 695లు ఇచ్చారు. అలానే ఈ క్రమంలోనే సీరియల్ నెంబర్లు 7లో ఎం10 మెటల్‌కి రూ.2కోట్ల 99 లక్షల 278, ఎం15కి రూ.5కోట్ల 27లక్షల 20వేల389లు, ఎం25కి రూ.కోటి 68లక్షల 715 లు గా ఎస్టిమేట్‌లో చూపించారు. కాగా మొత్తం రూ.33కోట్ల3లక్షల50వేల మంజూరులో పైన పేర్కొన్న అంశాలే చాలావరకూ ప్రధానం. అలుగు స్ట్రక్చర్‌ని కాపాడే పనిభాగాలివి. అందుకే ఇక్కడ ఇన్నికోట్ల కేటాయింపు సాంకేతికంగా జరిగింది. ఐతే కొందరు పత్రికలవారు ఇరిగేషన్ వారినుంచి ఎస్టిమేషన్ కోరగా వారిచ్చిన దాంట్లో మొత్తంగా కలగలిసిన కలగలిపినా అంచనా వివరాలు ఇచ్చారేగానీ., డిటైల్డ్ ఎస్టిమేషన్ చూస్తేనే తప్ప.., ఇప్పటిదాకా పూర్తయిన పనికీ ఎస్టిమేషన్లోని వాస్తవికతకూ ఏమాత్రం పొంతన కుదురుతుందో చెప్పగలమని కొందరు ఈ రంగంలో అనుభవమున్న మాజీలు లోతైన రహస్యాలను వెల్లడిస్తున్నారు. అంటే ఉదాహరణకు ఎం10, ఎం15,ఎం20,ఎం25 కంకర వినియోగానికి సంబంధించి రేట్లు తెలుస్తున్నాయి తప్ప.,అదే సమయంలో అలుగులోని బాడీవాల్, ఏప్రాన్, కటాఫ్ వాల్, సైడ్‌వాల్, ఈ విడిభాగాల లోతెంత., వెడల్పెంత, పొడవెంత.,అనే వివరాలతో పాటు ఏ భాగానికి ఏ సైజ్ కంకర వాడారు.,అనే సమగ్ర వివరాలను ఇంజనీర్లు బయటపెడితే తప్ప అసలివి ఆరోపణలా నిజాలా లేక కావాలని.,ఇలాంటి ప్రజాహిత పనులమీద బురదచల్లుతున్నారా అనేది తెలదు. అంటే ఈ భాగాల్లో ఎంత సైజు కంకర.,ఎంత క్వాంటిటీతో నింపారు అనే సంగతులను బహిరంగ పరచడంలో తప్పుయితే లేదుకదా. ఎందుకంటే మంచో చెడో ఆయకట్టు రైతులనుంచీ ఇతరుల నుంచీ ఆరోపణలు అనుమానాలూ ఉన్నాయి కాబట్టి పారదర్శకంగా ఉంటే పోతుంది. అందువల్ల ఇరిగేషన్ ఇంజనీర్లు స్థానిక ప్రజలతో ఓ సమావేశం ఏర్పాటుచేసి శ్వేతపత్రాన్ని విడుదల చేస్తే సరిపోతుందనే భావన సర్వత్రా వినవస్తున్నది. మరి వీళ్ళు ఈ సూచనలను ఎలా తీసుకుంటారో చూడాలిమరి.

## ఏసీబీ దెబ్బకుమున్సిపాలిటీలో అలజడి

### మొదటి పేజీ తరువాయి..

మారుమోగుతుంది. ఈ తనిఖీల్లో రికార్డులు ఆర్థిక, లావాదేవీలు పనులు, పెండింగు దరఖాస్తులు, తదితర కార్యాలయం మొత్తం పనితీరు పరిశీలించి ఈ దిగువ తెలిపిన లోపాలు గుర్తించి ప్రభుత్వానికి ఏసీబీ బృందం నివేదిక అందజేసింది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ పథకం (ఎల్ఆర్ఎస్) 2025 26 సంవత్సరానికి 16 కోట్ల44 లక్షల 15 వేల రూపాయలు వసూలు చేయాల్సింది ఉండగా, మూడు కోట్ల 36 లక్షల వసూలు చేశారు, మిగతా 13 కోట్ల ఎనిమిది లక్షల 15 వేల రూపాయలు వసూలు చేయలేదు. అలాగే ప్రాపర్టీ టాక్స్ (బిల్డింగులు గృహాలు తదితర వాటిపై) ఐదు కోట్ల 12 లక్షల 68 వేల రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, 4 కోట్ల 9 లక్షల 85 వేలు రూపాయలు వసూలు అయింది, మిగతా కోటి 2 లక్షల83 వేల రూపాయలు వసూలు కాలేదు.

షాపింగ్ కాంప్లెక్స్ ల మీద 62 లక్షల 61 వేల 525 రూపాయలు వసూలు చేయాల్సింది ఉండగా, రూ 53 లక్షల 38 వేల6 55రూపాయలు వసూలైంది, మిగతా 8, లక్షల72 వేల 870 రూపాయలు వసూలు కాలేదు. ప్రకటనల( అడ్వర్టైజ్మెంట్లు) మీద రావలసిన ఆదాయం 3 లక్షల 80 వేల 679 రూపాయలు రావలసి ఉండగా వీటి మీద ఒక్క రూపాయి వసూలు చేయనట్లుగా తేలింది. పైన తెలిపినఆర్థిక లావాదేవీలు విషయం గురించి సిబ్బంది మొబైల్ ఫోన్లు పరిశీలించి అనుమానాస్పద లావాదేవీలను ఏసీబీ బృందం కనిపెట్టారు. మున్సిపాలిటీలోనే బిల్ కలెక్టర్, మేనేజర్, మొబైల్లలో తదితరులతో సంబంధం ఉన్నట్లు అనుమానాస్పద లావాదేవీలను గుర్తించారు.

రికార్డుల నిర్వహ ణలో ఆదాయం వసూళ్లలో మరికొన్ని లోపాలు బయటపడ్డాయి వీటన్నిటిని మరింత లోతుగా విచారణ జరుపుతున్నట్లు అధికారిసెల్ ఫోను, రికార్డులు సీజ్ చేసిఏసీబీ బృందం ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులు ఎవరైనా సరే వాట్సాప్ నెంబర్ 944044 6106, గాని 10 64 నెంబర్ కి గాని ఫోన్ చేస్తే ఫిర్యాదు దారుని పేరు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డిఎస్పి వై రమేష్ తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ అంజాద్ అలీ పదవీ విరమణ

**" ఏప్రిల్ 01, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సీనియర్ నాయకులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్ గా పదవీ విరమణ పొందిన అంజాద్ అలీ ఆత్మీయ అభినందన సభ హనుమకొండ లోని టీజీవో భవన్ లో జరిగింది. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవో మాజీ అధ్యక్షులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ జేఏసీ మాజీ చైర్మన్ పరిటాల సుబ్బారావు, రాష్ట్ర టీఎన్జీవోల సంఘం మాజీ అధ్యక్షులు !! టి.ఎస్.పి.ఎస్.సి మాజీ మెంబర్ కారం రవీందర్ రెడ్డి గార్లు హాజరయ్యారు. మరొక అతిథి కారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ల సౌభ్రాతృత్వానికి సూచికగా రంజాన్ పండుగను వేడుకలా నిర్వహించేవారని అదేవిధంగా మిగితా హిందూ మరియు క్రిస్టియన్ పండుగలను కూడ అదే స్ఫూర్తితో జరుపుకునే వారని అభినందించారు. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎన్జీవో కోశాధికారిగా, టీజీవో ఉపాధ్యక్షునిగా, జనగామ జిల్లాకు తొలి టీజీవో అధ్యక్షునిగా వివిధ హోదాలలో పనిచేసి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘానికి , టీఎన్జీవో యూనియన్ కు ఎనలేని సేవ చేశారని అభినందించారు. ఈ సమావేశంలో టిజీవో హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకవరం శ్రీనివాస్ కుమార్, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, టీజీవో వరంగల్ జిల్లా



కార్యదర్శి ఫణి కుమార్, టీజీవో రాష్ట్ర కార్యదర్శులు కోల రాజేష్, కిరణ్ కుమార్ గౌడ్, ఆస్నాల శ్రీనివాస్, హనుమకొండ టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్, వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గజ్జెల రాంకిషన్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్యా నాయక్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల అధికారులు, ఉద్యోగులు మరియు అంజద్ అలీ బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. టీజీవో కోశాధికారి రాజేష్ కుమార్, హనుమకొండ జిల్లా టీఎన్జీవో కార్యదర్శి సోమయ్య, వెంకటేశ్వర్లు, అన్వర్ హుస్సేన్, చంద్రశేఖర్, సారంగపాణి, ట్రేసా నాయకులు రాజ్ కుమార్, రఘుపతి రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవో అండ్ టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు, మాధవి, పవిత్ర, మాధవ రెడ్డి, సతీష్ రెడ్డి, రవీంద్ర, వాసం శ్రీనివాస్, ఖాజా, హసన్, సురేష్ కుమార్, సాయిరాజ్, సతీష్, రాజేష్ రెడ్డి, రమణారావు, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డానియల్, కార్నేలియస్, అమర్, జగదీశ్వర్, ప్రాథమిక సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

## నేడు హనుమాన్ విజయయాత్ర

**పరకాల ఏప్రిల్ 1( ప్రభాత వార్త )**

విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం పరకాలలో వీర హనుమాన్ విజయ శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఇందుకు పట్టణంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణాన్ని కాషాయ జెండాలు, తోరణాలతో అలంకరించారు. స్థానిక బొడ్రాయి వద్ద పూజలు చేశాక, ప్రారంభమయ్యే విజయ యా త్ర పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి మొగుళ్లపల్లి రోడ్డులోని భక్తాంజనేయ స్వామి ఆలయం తోరణం వద్ద ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. దేవాలయాలు, పలు సంఘాల ఆధ్వర్యం లో శోభాయాత్రకు స్వాగతం పలికి మజ్జిగ, నీళ్లు, పులిహోర ప్యాకెట్లు అందజేయనున్నా రు. ఇందుకోసం పలు ప్రాంతాల్లో స్వాగత ఫ్లెక్సీలు, వేదికలు ఏర్పాటుచేశారు. హిందువులందరూ యాత్రలో పాల్గొనాలని కోరారు. కాగా శోభాయాత్రను పురస్కరించుకొని పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేశారు. భక్తిభావంతో ర్యాలీ నిర్వహించాలని, ఇతరులను కించపరిచే విధంగా వ్యవహరించవద్దని సూచించారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ధర్మసాగర్ ఏప్రిల్ 1( ప్రభాత వార్త )**



ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామం వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, ఐదు గురు గాయపడ్డారు. కారులో తరిగొప్పుల మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు. మృతులు ఒకే కుటుంబానికి చెందినవారిగా సమాచారం. వరంగల్ వెళ్లి తిరిగి వస్తుండగాఈ ప్రమాదం చోటు చేసుకుంది

## గంజాయి కేసులో ఐదుగురికి 20 ఏళ్ల కారాగార శిక్ష

**ఆత్మకూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 1:**

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో ఐదుగురు నిందితులకు కోర్టు కఠిన శిక్ష విధించినట్లు స్థానిక సీఐ సంతోష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం 2017 డిసెంబర్ 20న ఆత్మకూరు మండలం చౌల్లపల్లి శివారు లో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 100 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో పాల్గొన్న పవులూరు వెంకటేష్, అబ్బోజు వెంకటేష్, పరిపల్లి కార్తిక్, అనంతుల సాంబయ్య, కొక్కరకొండ చంద్రయ్యలను పోలీసులు అరెస్టు చేసి ఎన్‌డిపిఎస్ చట్టం , వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కేసును మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణకు సమర్పించారు. కేసును విచారించిన న్యాయమూర్తి బి. అపర్ణ దేవి నిందితులపై ఉన్న ఆరోపణలు రుజువయ్యాయని తేల్చి ఒక్కొక్కరికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కాగా ఈ కేసులో అప్పటి ఆత్మకూరు ఎస్సై బి. రవీందర్ ఫిర్యాదు చేయగా, ఆత్మకూరు సీఐ కె. రాజ్యలక్ష్మి దర్యాప్తు నిర్వహించారు. కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదనలు వినిపించారు. ఈ కేసులో లైజన్ ఆఫీసర్‌గా ఏఎస్ఐ కె. పరమేశ్వరి, సీడీఓగా పీసీ ఆర్. ఉమేష్ పనిచేశారు. గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు..

## మూడు నెలల సన్న బియ్యాన్ని పంపిణీ

**రాయపర్తి ప్రభాత వార్త ఏప్రిల్ 1**

రాయపర్తి మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో మూడు నెలల సన్న బియ్యం రేషన్ కార్డ్ దారులకు గ్రామ సర్పంచ్ గారి సంద్ర భిక్షపతి రేషన్ షాపు డీలర్ నాగరాజు రేషన్ షాపులో బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మచ్చ రమేష్, రేషన్ కార్డు లబ్దిదారులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## వంద పడకల ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే

**పరకాల ఏప్రిల్ 1(ప్రభాత వార్త )**

పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరితగతినా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో శిలాఫలకాలకే పరిమితం అయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ లో ఉన్న బిల్లులను ఇప్పించామని అన్నారు. త్వరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో పరకాల మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో శంకుస్థాపన చేస్తారని అన్నారు.

## కారు డీకోని యువకుడు మృతి

*ఖమ్మం రూరల్, మార్చి 31(ప్రభాత వార్త )*

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. మద్దులపల్లి గ్రామానికి చెందిన గొడ్డ గొర్ల ప్రసాద్ మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో ప్రసాద్ మద్దులపల్లి స్టేజ్ వద్ద ఉన్న కిరాణా షాపుకు వెళ్లి తిరిగి రోడ్డు దాటుతుండగా హైద్రాబాద్ వైపు నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రసాద్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న సీఐ ముష్కరాజు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా, రేపు గురువారం ప్రసాద్‌కు నిశ్చితార్థం జరగాల్సి ఉండగా, అంతలోనే ఈ దుర్ఘటన చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇంట్లో జరగాల్సిన శుభకార్యం ఇంట కన్నీటి వాతావరణంగా మారింది.

## అర్ధరాత్రి దొంగల బీభత్సం

**ఇంట్లో చొరబడిసొత్తు చోరీ పారిపోతుండుగా పట్టుకున్న బాధిత కుటుంబం**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

దొంగల బీభత్సవంతో ఒక్కసారిగా మండలం ఉలిక్కిపడింది.అర్ధరాత్రి ఇంట్లో చొరబడి సొత్తు చోరీ చేసి పారిపోతుండుగా బాధిత కుటుంబం ధైర్యం చేసి దొంగల ముఠా లోని ఇద్దరినీ పట్టుకున్నారు. మరో ఇద్దరు పారిపోయారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు భీభతవ్సం సృష్టించారు. గ్రామానికి చెందిన మల్లెల బ్రహ్మాచారి కుటుంబం ఇంటి బయట నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి తరువాత నలుగురు దొంగలు ఇంటి చుటూ రెక్కీ నిర్వహించారు. ఇందులో ఇద్దరు దొంగలుమంచం కింద నుంచి దూరి ఇంట్లో చోరబడి వెండి, బంగారం చెవిదిద్దులు, సెల్ఫోన్ ను చోరీ చేశారు. అంతటి తో ఆగకుండా పక్కనే ఉన్న సీతారామయ్య ఇంట్లోకి చొరబడి బీరువా తీస్తుండుగా అలికిడి కి బ్రహ్మచారి నిద్ర నుంచి లేచి చూసే సరికి దొంగలు కనిపించారు. భయంతో కేకలు వేయటంతో స్థానికులు మేల్కోని పరుగులు తీసి దొంగల వెంటపడ్డారు. నలుగురులో ఇరువురు దొరకకగా మరో ఇద్దరు పరారయ్యారు. పట్టుకున్న ఇద్దరినీ స్థానిక పోలీసులకు అప్పగించారు. దొంగలు స్థానికులా లేక అంతరాష్ట్ర ముఠానా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారం రోజుల క్రితమే స్థానిక దేవాలయంలో చోరబడి అభరణాలు చోరీ చేసిన ఘటన మరవకముందే దొంగల ముఠా గ్రామంలో ఆలజడి సృష్టించటంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పోలీసులు గస్తీ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

## ఆటో డ్రైవర్ నిరక్ష్యం..ప్రాణం తీసింది..

*కొణిజర్ల ఏప్రిల్ 01ప్రభాత వార్త :*

కొందరు వాహన డ్రైవర్ల నిరక్ష   ్య పోకడలు..నిత్యం రోడ్డు ప్రమాదాలు సంబవిస్తూ అమాయక ప్రయాణికుల ప్రాణాలు బలితీసుకొని పొట్టనబెట్టుకోవడంతో.. ఆ చనిపోయిన వారి కుటుంబాలు దిక్కు,దిశ కోల్పోయి అనాధల్లా రోడ్డున పడుతూ అయ్యో దేవుడా అంటూ గుండెలవిసేలా రోదిస్తున్నా.. అది మనం కూడా చూసి అయ్యో పాపం అంటూనే కూడా..నేటికీ కొందరు డ్రైవర్లు పెడచెవినబెట్టి నిరక్ష   ్య ధోరణి వీడట్లేదనడానికి నిలువెత్తు నిదర్శనమే ఓ ఆటో డ్రైవర్ అంతులేని నిరక్ష   ్యంగా తన వాహనాన్ని నడిపి ఓ వ్యక్తి ప్రానాన్ని బలి తీసుకొన్న హృదయ విధారక ఘటన బుధవారం కొణిజర్ల మండలంలో చోటుచేసుకుంది.స్థానికులు, పోలీస్ వారు తెలిపిన వివరాలు ప్రకారం.. హైదరాబాద్ సమీప శంషాబాద్ కి చెందిన నంబి పనిదర్ (వయసు 31)తన భార్య రేణుక పుట్టినిల్లు అయిన మండల పరిధిలో పెద్దగోపతి గ్రామనికి కాన్పు కోసం వచ్చి కుమారుణికి జన్మనిచ్చి. అనంతరం మూడో నెల వచ్చిందని.. తన భర్త, పినతల్లిని తీసుకొని పెద్దగోపతి తన భార్య దగ్గరికి వచ్చి బుధవారం తిరుగు ప్రయాణం కోసం అదే గ్రామానికి టీఎస్04 యుఈ 4450 అను నెంబర్ గల ఆటోను కిరాయికి తీసుకొని ఉదయం 10 గంటల సమయంలో బయలుదేరి కొణిజర్ల మీదుగా ఖమ్మం కి వెళ్తున్న క్రమంలో తనికెళ్ళ సమీపంలో గ్రేస్ కాలేజీ సమీపంలోకి రాగానే ఆటో డ్రైవర్ నిరక్ష   ్య ధోరణితో అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోఏ క్రమంలో అదుపు తప్పిన ఆటో ఒక్కసారిగా పల్టీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న పనిధర్ ఆటో కిందపడి తలకు తీవ్ర గాయమై, రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి వెళ్లగా..భార్య రేణుక తన భర్తను హత్తుకొని అయ్యో దేవుడా ఏంటి ఈ ఘోరం అంటూ బోరున విలపిస్తూ ఎవరైనా తొందరగా హాస్పిటల్ కి తీసుకెళ్లి కాపాడండని ప్రాధేయపడ్డా కూడా 15 నిమిషాల పాటు ఎవరూ ముందుకు రాకపోవడంతో, అటుగా వెళుతున్న కొందరు స్పందించి సమీపంలో ఉన్న గ్రేస్ హాస్పిటల్కు తీసుకువెళ్లగా అప్పటికే చనిపోయిందు అని వైద్యులు నిర్ధారించి, పది నిమిషాలు ముందు తీసుకొచ్చినట్లయితే బ్రతికే అవకాశం ఉండేదని తెలపడం గమనార్హం. అనంతరం స్థానికులు పోలీస్ వారికి సమాచారం అందించగా స్థానిక ఎస్సై సూరజ్, ఘటన స్థలానికి చేరుకొని విచారించి, మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించడం జరిగింది.కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్సై తెలిపారు. కాగా మృతుడు శంషాబాద్ విమానాశ్రయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తూ..అనుకోని విధంగా ఇలా రోడ్డు ప్రమాదం సంబవించి మృత్యు వాత పడడంతో తన భర్తని చూస్తూ బోరున విలపిస్తూ .. అయ్యో దేవుడా నాకెంత టి అన్యాయం చేశావయ్యా, నా పసిబిడ్డకి తండ్రిని ఎలా చూపియ్యాలని



మొరపెడుతూ కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న తీరును, చూసిన చూపరులను కంటతడి పెట్టించింది.కాగా ఇట్టి ఘటనలో మరో ఇద్దరికి స్వల్ప గాయాలు కావడం గమనార్హం.

## పల్లె ప్రకృతి వనంలో మోటార్ దొంగతనం

*బూర్గంపహాడ్, ప్రభాత వార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామపంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనంలో గత రాత్రి బోరు మోటార్ దొంగిలించినట్లు గుర్తించారు. బుధవారం ఉదయం పల్లె ప్రకృతి వనం లో స్థానిక సర్పంచ్ బాబురావు ఉప సర్పంచ్ మహంకాళి రామారావు వెళ్లి పరిశీలించగా మోటారు దొంగతనానికి గురైనట్లు గుర్తించి బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## స్తంభం పై నుండి పడి వ్యక్తి మృతి

*ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*



పట్టణంలోని మెయిన్ రోడ్డు వద్ద విద్యుత్ లైన్ల మరమ్మత్తులు చూస్తున్న క్రమంలో విద్యుత్ స్తంభం పై నుంచి క్రిందపడి ఉదయ్ అనే కాంట్రాక్ట్ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్తు లైన్లను మరమ్మత్తు చేస్తున్న క్రమంలో ఎల్సి తీసుకున్నట్లు తెలుపడంతో కాంట్రాక్టు కార్మికుడు విద్యుత్ స్తంభం ఎక్కినట్లు తెలిపారు. దీంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్ కు గురై క్రింద పడి ఉదయ్ అనే కాంట్రాక్ట్ కార్మికుడు మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడు మర్రిగూడెం గ్రామానికి చెందినట్లు తెలుస్తుంది.

## పాత కక్షలు నేపథ్యంలో వ్యక్తిపై దాడి

*టేకులపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*



టేకులపల్లి మండలంలో వ్యక్తుల మధ్య వివాదం దాడి చేసుకునే స్థాయికి వెళ్లిన ఘటన చోటుచేసుకుంది టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం గోలియా తండా గ్రామానికి చెందిన బానోత్ దిక్కులాల్ అనే యువకుడి పై తండ్రి కొడుకులు బోడా ఫూల్ సింగ్, తన కుమారుడు బోడా వినోద్ నాయక్ అనే వ్యక్తి ఏ కాలనీ తండా వద్ద బైక్ ని అడ్డగించి ఇద్దరు కలిసి జాక్ రాడ్ తో బిక్కులాల్ ను విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు

## రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని మృత దేహం

*ఖమ్మం అర్బన్, మార్చి 31(ప్రభాత వార్త )*



ఖమ్మం జి ఆర్ పి పోలీస్ పరిధిలో మామిళ్లగూడెం వద్ద గుర్తు తెలియని మగ వ్యక్తి రైలు ఢీకొన్న సంఘటన బుధవారం నెలకొంది.మృతదేహాన్ని రైలు పట్టాల నుండి తీసి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మార్చురిలో భద్రపరచుటకు ఖమ్మం జీఆర్పి పోలీస్ వారీ సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ ఘటనా స్థలం వద్దకు చేరుకొని పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని పరిశీలించగా మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు రైల్వే పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని రైలు పట్టాల నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలలించారు.ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు




## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

### ద్విచక్ర వాహనదారులకు గాయాలు

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

ద్విచక్ర వాహనదారుడు రోడ్డుపై నడిచి వెళ్తున్న లారీ డ్రైవర్ ను ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయమై మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గున్నేపల్లి గ్రామ శివారులో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా తరిగొప్పుల మండలం



గ్రామానికి చెందిన డ్రైవర్ చిలువేరు రమేష్ (32) హైదరాబాద్ సింధు పార్సెల్ సర్వీస్ చెందిన లారీని హైదరాబాదు నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే క్రమంలో మండల పరిధిలోని గున్నేపల్లి గ్రామ శివారులో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలోలారీ టైర్ పంచర్ అయింది. లారీ డ్రైవర్ రమేష్ పంచర్ షాప్ కోసం వెతుకుతూ రోడ్డుపై నడుస్తూ వెళుతున్న సమయంలో సత్తుపల్లి నుండి మొద్దులగూడెం వైపుకు వెళుతున్న అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు (బూరుగు వంశి, నారం నాగరాజు) ద్విచక్ర వాహనంపై వస్తు లారీ డ్రైవర్ ను బలంగా ఢీ కొట్టారు. లారీ డ్రైవర్ తాలకు బలమైన గాయమైంది. విచిత్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబు లెన్స్ లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ రమేష్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు. పరీక్షి   ంచిన వైద్యులు లారీ డ్రైవర్ అప్పటికే మృతి చెంది నట్లుగా నిర్ధారించారు. ఈ ప్రమాద ఘటనపై పార్సిల్ సర్వీస్ అశ్వరా వుపేట ఏజెంట్ మోలాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## భార్యను చంపిన భర్తకు ఏడేళ్లు జైలు శిక్ష, 5 వేలు జరిమానా

*కారేపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

క్షణికావేశంలో భార్యను చంపిన భర్తకు ఏడేళ్లు జైలు శిక్ష, 5 వేల రూపాయలు జరిమానా విదిస్తూ 4వ అదనపు జిల్లాసెషన్స్ న్యాయమూర్తి (ఫ్యామిలీ కోర్టు) ఎం అర్చన కుమారి తీర్పు వెల్లడించారు.వివరాలకు వెళితే.. 2025 ఫిబ్రవరి 20 న మధ్యప్రదేశ్ రాష్ట్రందిండోరి ప్రాంతానికి చెందిన నిందితుడు కమలేష్ మరావి (38) అతని భార్య పింకీ మాధవి మిర్చికోత పనులకు నిమిత్తం సింగరేణి మండలంలక్షీ   ్మపురం, జైత్రం తండా పంచాయతీ సమీపంలో పలువురు కూలీలతో కలిసి ఉంటున్నారు. ఉదయాన్నే భార్యాభర్తలు గొడవపడి విచక్షణ కోల్పోయిన భర్త కమలేష్ భార్యను విపరీతంగా కొట్టడంతో మృతి చెందింది. బాధితుల ఫిర్యాదు మేరకు కారేపల్లి పోలీస్ స్టేషన్లోద్పి.వ్ని.45/2025 ఎస్సీ నెంబర్.78/2025సెక్షన్ 105 బి ఎన్ ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పుచెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి విచారణ అధికారలు ఇన్స్పెక్టర్ బి తిరుపతి రెడ్డి, ఎస్సై. రాజారాం, అదనపు ప్రభుత్వ న్యాయవాదిపి స్వప్న,కోర్టు డ్యూటీ ఆఫీసర్/హెడ్ కానిస్టేబుల్ టి వెంకటేశ్వరరావు, కోర్టు లైజనింగ్ ఎస్సై కె.శ్రీకాంత్ ఎస్సై రీ. శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్శ్రీనివాసరావు హోంగార్డ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీసు అభినందించారు.

## పినపాకలో ఉచిత వైద్య శిబిరం

*తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పినపాక గ్రామంలో కొణిజర్ల గ్రేస్ మెడికల్ వైద్యులచే పినపాకలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ప్రారంభించారు. పేదలకు వైద్య సేవలందించడం కోసం కృషిచేస్తానని అన్నారు. మూడు నెలలకోసారి ప్రముఖ వైద్యులతో



మాట్లాడిగ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తానని అన్నారు. ఈసందర్భంగా గ్రేస్ వైద్య సిబ్బందిని అభినందించారు.

# సరిహద్దు రోడ్డు వివాదం..

- భద్రాద్రి ములుగు జిల్లా ఇసుక క్వారీ నిర్వాహకుల ఆగడాలు
- ఏడాదిగా అదేతంతు
- గిరిజన ఇసుక సొసైటీ సభ్యుల ఆద్వర్యంలో ధర్నా
- నాలుగు గంటలపాటు ప్రయాణికుల పాట్లు
- సహనం కోల్పోయిన ప్రయాణికులు
- సొసైటీ నిర్వాహకులకు ప్రయాణికులకు స్వల్ప వాగ్వాదం..
- రంగంలోకి దిగిన పోలీసులు ధర్నా విరమణ..



**చర్ల, ఏప్రిల్ 01,(ప్రభాతవార్త):** భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లా సరిహద్దులోని రాళ్లవాగు వంతెన సమీపంలో చర్ల మండలంలోని ఇసుక సొసైటీ సభ్యులు భుదవారం ఉదయం నాలుగు గంటలపాటు దర్నా చేసారు. చర్ల నుండి వెంకటాపురం మీదగా హైదరబాద్ వెళ్లే ఇసుక లారీలను వెంకటాపురం మండలంలోకి గత ఏడాది కాలంగా రానీయడంలేదు దీంతో ఇసుక సొసైటీ నిర్వాహకులు నష్టపోతున్నామని అన్నారు. రాళ్లవాగు వంతెన గత ఏడాది క్రితం కుంగిపోవడంతో ఆ ప్రాంతంలో సుమారు ఆరునెలలపాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈక్రమంలో పాడైన బ్రిడ్జి సగం వరకు మాత్రమే పునః నిర్మాణం చేపట్టారు. అయినా మిగిలిన కొంత భాగం అంతంత మాత్రం ఉండటంతో భారీ వాహనాల రాకపోకలను నిలిపివేసారు. బ్రిడ్జి సమీపంలో డైవర్షన్ రోడ్డు వేసి కొన్ని రోజులపాటు ఇసుక లారీలను నడిపించారు. చర్ల వెంకటాపురం మండలాల్లో నిర్వహించే ఇసుక క్వారీలకు వచ్చే లారీలతో వెంకటాపురం మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామల ప్రజలు అవసరాల నిమిత్తం బయటకు రావాలంటే బయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఇసుక లారీలతో ప్రమాధాలు జరుగుతున్నాయని సుమారు ఎనిమిది నెలల క్రితం రాళ్లవాగు సమీపంలో పెద్ద ఎత్తున వెంకటాపురం మండల వాసులు అందోళన చేపట్టారు. భద్రాద్రి జిల్లా లారీలు ములుగు జిల్లాలోకి రావద్దని ఇక్కడ లారీలతోనే ఇబ్బందులు పడుతుంటే ఆ జిల్లా లారీలు కూడా వస్తే తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని అధికారులకు మొరపెట్టుకున్నారు. అప్పటి నుండి చర్ల మండలంలో నిర్వహించే ఇసుక క్వారీకి వచ్చే వాహనాలను రాకుండా అధికారులు అక్కడ చెక్ పొస్టు ఏర్పాటు చేసారు. ఈ చెక్ పొస్టు నిర్వహణ భాద్యతలను పొలీసు శాఖ చేపట్టింది. భారీ వాహనాలు అధిక సామర్ధం గల వాహనాల రాకపోకలను నిలిపివేసారు. దీంతో చర్ల మండలంలో నిర్వహించే ఇసుక క్వారీలకు వచ్చే లారీల సంఖ్య తగ్గపొయాయి. వయా వెంకటాపురం మీదగా హైదరాబాద్ వెళ్తే సుమారు 70 కిలో మీటర్ల వ్యయభారం తగ్గ లారీలకు రవాణా మార్గం సులభం అవుతుంది. అలా కాదని భద్రాచలం మీదగా వెళ్లాలంటే కిలోమీటర్లు పెరగటంతోపాటు వ్యయ భారం పెరగి వాహనాల రద్దీతో వాహన రాకపోకలు భారంగా మారడంతో ఇసుక క్వారీలకు లారీలు రావడంలేదు. దీని వలన ఇసుక క్వారీల నిర్వహణ కష్టతరంగా మారిందని గమనించిన ఇసుక క్వారీల నిర్వాహకులు సొసైటీల సభ్యుల ఆధ్వర్యంలో భద్రాద్రి ములుగు సరిహద్దులోని వెంకటాపురం మండలంలోకి లారీలను అనుమతించాలని పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు 4 గంటలపాటు దర్నా చెయ్యడంతో అటుగా ప్రయాణించే వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక దశలో ప్రయాణికులకు దర్నా నిర్వహకులకు మద్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ధర్నా విషయంపై ఆరా తీసిన సిఐ రాజువర్మ నేతృత్వంలో ఎస్.ఐ కేశవ్ స్పెషల్ పార్టీ పొలీసులు రంగంలోకి దిగి సొసైటీ నిర్వహకులు సభ్యులతో మాట్లాడి సరిహద్దు వివాదంపై ఇరు జిల్లాల అధికారులతో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ధర్నా చెయ్యడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని అందోళన విరమించాలని చెప్పడంతో సొసైటీ సభ్యులు సానుకూలంగా స్పందించి ధర్నా విరమించారు.

**- ధర్నాకు అనుమతులు ఉన్నాయా...?**

**- ప్రయాణికుల బాధలు అధికారులకు పట్టవా..?**

చర్ల వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా టెంట్ వేసి సుమారు నాలుగు గంటలపాటు ధర్నా చెయ్యడంలో ఆర్టీసి బస్ లో ప్రయాణించే ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు స్కూల్ పిల్లలు అనేక ఇబ్బందులు పడ్డారు. అసలే వేసవి కాలం అందునా అడవి ప్రాంతంలో ధర్నా చెయ్యడం వలన మంచి నీళ్లు కూడా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక దశలో సహనం కోల్పోయిన ప్రయాణికులు అందోళన చేస్తున్న వారిపై అగ్రహానికి గురైయ్యారు. అప్పటికే అక్కడకి పొలీసులు చేరుకోవడంతో ఎటువంటి అలజడి జరగలేదు. ఎద్దైనా ప్రధాన రహదారిపై ఆందోళన ధర్నా వంటి కార్యక్రమాలు చేపట్టడం చట్ట వ్యతిరేఖం అటువంటి కార్యక్రమాలు చేపట్టాలి అంటే పొలీసుల అనుమతి తప్పనిసరి. ఇసుక సొసైటీ నిర్వహకులు సొసైటీ సభ్యులు చేపట్టిన దర్నాకు అనుమతులు ఉన్నాయా...అనుమతులు లేకుండా చేపట్టిన కార్యక్రమంపై సంభందిత అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచిచూద్దాం..

# తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించడమే అన్నప్రాసన

**- సర్పంచ్ తాటి వాణి**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** చిన్నారుల ఎదుగుదలకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించేందుకు అన్నప్రాసన వేడుక ప్రారంభిస్తారని కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి అన్నారు. కృష్ణ సాగర్ గ్రామపంచాయతీలోని ఎస్టీ కాలనీలో అంగన్వాడి కేంద్రం నందు బుధవారం చిన్నారులకు అన్నప్రాసన వేడుక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన చిన్నారులకు తల్లిపాలు మాత్రమే కాకుండా అదనపు పౌష్టికాహారం అందించడం ,శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, పోషకాహార లోపాన్ని నివారించడం, చిన్నారుల ఎదుగుదలను ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం ఏ ఎల్ ఎం సి నూతన కమిటీని ఎన్నుకున్నారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ భూక్య మోహన్ రావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బాధావత్ సురేష్ గుండి వెంకటేశ్వర్లు, మడకం దేవా, పద్దం రాజు, ఎంపీపీ ఎస్ హెడ్మాస్టర్ కోటేశ్వరావు ,ఉపాధ్యాయులు భీముడు, అంగన్వాడీ టీచర్ పుల్లమ్మ ,ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్య ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దుమ్ముగూడెం మండలం లోని సీతారాంపురం గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజేందర్ సింగ్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను సెంట్రల్ సిలబస్ తో అందించడానికి ప్రభుత్వం ఏకలవ్య స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని రకాల సదుపాయాలు డిజిటల్ తరగతి గదులు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు క్రీడా సదుపాయాలు అన్ని ఉన్నాయని అన్ని సదుపాయాలు ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థుల డ్యాన్సులు ఏకలవ్య థీమ్ సాంగ్ చాలా ఆకర్షణీయంగా నిలిచాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజేందర్ సింగ్ గారు మ్యూజిక్ టీచర్ నాగశ్రీ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో వైభవంగా వసంతోత్సవం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో బుధవారం స్వామివారికి నవానిక ధ్వజారోహణ తిరు కళ్యాణ మహోత్సవంలో భాగంగా 8వ రోజు వసంతోత్సవం హవనం, సాయంకాలం స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి వాసు పలువురు ఆలయ అధికారులు వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఆకట్టుకున్న సీతారాముల వసంతోత్సవం

- సూర్యప్రభ వాహనంపై స్వామి వారికి తిరువీది సేవ
- నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు
- రేపటి నుంచి ప్రారంభం కానున్న నిత్య కల్యాణాలు

**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచల శ్రీ సీతారామ చంద్రస్వామి వారి



దేవస్థానంలో జరుగుతున్న వసంత పక్ష ప్రయుక్త తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి వంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారి ఉత్సవమూర్తులను అంత రాలయం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కల్యాణ మండప వేదికపై ఆసీనులను చేసారు. అనంతరం అర్చకులు విశ్వక్షేనార్చన, పుణ్యాహావచనం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అనంతరం పసుపులోకి లక్ష్మీదేవిని ఆవాహనం చేశారు. తొలుత మూలమూర్తులకు, ఆనంతరం లక్ష్మీ అమ్మవారికి, ఆండాళ్ అమ్మవారికి, భద్రుని గుడి, ఆంజనేయస్వా మి వార్లకు చివరగా ఉత్సవమూర్తులకు వసంతాన్ని చల్లారు. నూతన వధూవరులైన సీతమ్మవారిని, శ్రీరామున్ని ఎదురెదురుగా ఉంచి నిర్వహించిన వసంతోత్సవ క్రతువు భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వసంతోత్సవ విశిష్టతను వేద పండితులు వివరించారు. భక్తులపై స్వామివారి వసంతాన్ని చల్లి అర్చకులు ఆశీర్వదించారు. వసంతోత్సవం అనంతరం సూర్యప్రభ వాహనంపై స్వామివార్లను కొలువుదీర్చి తిరువీధి సేవ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పండితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో చివరి రోజున పవిత్ర గోదావరి నదిలో చక్రతీర్థం, సాయంత్రం పూర్ణాహుతి, ధ్వజావరోహణం, ద్వాదశ ప్రదక్షిణలు నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. శుక్రవారం నుంచి రామాలయంలో నిత్య కల్యాణాలు పునః ప్రారంభం కానున్నాయి.



# మొరంపల్లి బంజర సంత వేలం

**- 35 లక్షలకు కైవసం చేసుకున్న భద్రాచలం కు చెందిన భూక్య రంజిత్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బొర్రా సుభద్ర అధ్యక్షతన వారాంత సంతకు సంబంధించిన బహిరంగ వేలం పాట బుధవారం నిర్వహించారు. 2026 27 ఆర్థిక సంవత్సరానికి జరిగిన ఈ వేలంలో భద్రాచలానికి చెందిన భూక్య రంజిత్ నాయక్ ..35 లక్షల 61 వేలుకు సంత హక్కులను దక్కించుకున్నారు.

# గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**- సర్పంచ్ మంద నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న**

**- 50 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీల శంకుస్థాపన**

**బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:** గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష ్యం అని బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్న లు అన్నారు. బూర్గం పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 50 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలకు బుధవారం కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చొరవ తో గ్రామ అభివృద్ధికి విబిజీ రాంజీ నిధుల ద్వారా సిసి రోడ్లు నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజాప్రతినిధులుగా తమ పదవీకాలం ఉన్నంతవరకు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చేదిద్దే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. మట్టి లేని



రోడ్లుగా గ్రామంలో ప్రతి వీధిలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, పంచాయతీ ఈవో ప్రభాకర్ పంచాయతీరాజ్ శాఖ ఏఈ వీరభద్రాచారి , పంచాయతీ పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకులు భజన ప్రసాద్ చిప్పా రాజు, ప్రవీణ్, గుద్దేటి ప్రవీణ్ డాక్టర్ ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: ఏఐటీయూసీ

**కల్లూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**

రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు డిమాండ్ చేశారు. కల్లూరు లోని అంబేద్కర్ బొమ్మ వద్ద బుధవారం మున్సిపాలిటీ కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 100 సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను పూర్తిగా రద్దుచేసి వాటి స్థానంలో కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యాలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం తీసుకొని వచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతి ముఖ్యమైన పారిశ్రామిక వివాదాల చట్టం గ్రేట్ యూనియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1926 పారిశ్రామిక ఉపాధి చట్టం 1946 పారిశ్రామిక వివాదాల చట్టం పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో తీసుకొచ్చిన పారిశ్రామిక సంబంధాల కోడ్ 2022 లో అన్ని అంశాలు ఉన్నట్లుగానే కనిపిస్తాయి కానీ అవి ఆచరణకు సాధ్యం కావన్నారు. మోడీ ప్రభుత్వం భవిష్యత్తులో శాశ్వత ఉద్యోగాలు లేకుండా కాల పరిమితితో కూడిన



ఉద్యోగాలను సృష్టిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని వీరు ,అగ్నిపత్ లాంటి పథకాలతో ఈ విధానాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలియజేశారు. పారిశ్రామికవేత్తల అదృష్టం మేరకు 12 గంటలు పని దినం విధానాన్ని ప్రవేశపెట్టి బిజెపి పాలిత ప్రాంతమైన ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటకలలో ఆమోదింప చేశారని ఆయన విమర్శించారు. దీని ఫలితంగానే కర్ణాటక ప్రజల ఆగ్రహానికి గురై అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చిందని ఈ విధానాలను భవిష్యత్తులో ఎన్నికల్లో బిజెపికి ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఒడల కృష్ణమూర్తి కార్యదర్శి వజీర్మియా నాయకులు ప్రకాష్, సోషల్ మీడియా అధ్యక్షులు మణిరాజు, నాయకులు చిన్న, రాము, సామ్రాజ్యం ,రాధా, సుశీల, పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిపై బీఆర్ఎస్ అనుచిత వ్యాఖ్యల పట్ల ఖండన

**కల్లూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**

మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో భాగంగా మచ్చ లేని నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మెన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్స్ యాస నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, కృష్ణం శెట్టి లక్ష్మీ ్మ కొండలు, ఖమ్మంపాటి రాధా వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు



పసుమర్తి చంద్రరావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, జిల్లెల కృష్ణ రెడ్డి, లక్కిరెడ్డి ఏసు రెడ్డి, నోటి కృష్ణారెడ్డి, గురవయ్య, షేక్ అఫ్రోజ్, వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహారావు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్ కాంగ్రెస్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తిని వదిలి...ఉన్నతవిద్యవైపు ప్రయాణం..

**- వైద్యులుకు ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్‌లకు ఘనంగా సన్మానం**

**- వీడ్కోలు పలికిన ఆరోగ్య సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు**

**- వైద్య సేవలపై పలువురి ప్రశంసలు**

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**



అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు పలువురు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారులు ప్రియాంక, తన్మయి లకు వీడ్కోలు సన్మాన కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. వైద్య



వృత్తిని వదిలి ఉన్నత చదువులకు వెళ్తున్న ఇరువురిని.పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది సన్మానించి వీడ్కోలు పలికారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై విజయసింహారెడ్డి, ఎంఈఓ ఆనంద్ కుమార్, డిప్యూటీ తాహాశీల్దార్ జగదీశ్వరి పాల్గొన్నారు. వైద్యురాలు ప్రియాంక 2017 సంవత్సరం నుండి మండలంలో విశేష వైద్యసేవలందించారని అధికారులు కొనియాడారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి సిబ్బందిని ముందుండి నడిపించారని.అటవీ ప్రాంతంలో వలస ఆదివాసీలకు వైద్యం అందించడంలో ఆమె కృషి మరువలేనిదని అధికారులు కొనియాడారు. వైద్యురాలు తన్మయి కూడా 2023 సంవత్సరం నుండి అంకితభావంతో రోగులకు వైద్య సేవలు అందించి. ప్రజల మన్ననలు పొందారని ప్రశంసించారు. ఆసుపత్రి అభివృద్ధిలో ఇరువురు డాక్టర్ల పాత్ర కీలకమని. ఆరోగ్యసిబ్బందిని కుటుంబ సభ్యుల్లా చూసుకుంటూ ప్రభుత్వ దవాఖాన కు జాతీయ స్థాయి గుర్తింపు వచ్చేలా ప్రోత్సహించారని పేర్కొన్నారు. వైద్యురాళ్ళు ఉన్నత విద్యను(పీజీ)పూర్తి చేసి.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ప్రజా ప్రతినిధులు ఆకాంక్షి ంచారు.డాక్టర్లు ప్రియాంక, తన్మయి లతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో పనిచేసి. బదిలీపై వెళ్లిన ఫార్మసీ ఆఫీసర్ ప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్ లకు గౌరవంగా పుష్ప గుచ్చాలు అందజేసి.శాలువాలతో సత్కరించారు.సన్మాన కార్యక్రమంలో పెద్దిరెడ్డిగూడెం సర్పంచ్ నాగభూషణం, వైస్ సర్పంచ్ నరేష్, నాయకులు వేముల రమణ, వైద్యఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ రైతుల 'ధర'హాసం! రికార్డు స్థాయిలో గెలల ధర

**దమ్మపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ సాగుదారుల ఇంట కాసుల పంట పండుతోంది. మార్కెట్ పరిస్థితులు, అంతర్జాతీయ ముడి పామాయిల్ ధరలను బేరీజు వేస్తూ తెలంగాణ ఆయిల్ ఫెడ్ తీసుకున్న తాజా నిర్ణయంతో గెలల ధర మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరుకుంది. ఫిబ్రవరి నెలలో టన్ను ధర రూ. 21,546 ఉండగా, మార్చి నెలలో ఏకంగా రూ.1,459



పెంచుతూ రూ. 23,005గా ఆయిల్ ఫెడ్ ఖరారు చేసింది. సంస్థ చరిత్రలో టన్ను ధర రూ.23 వేల మార్కును దాటడం ఇదే తొలిసారి కావడంతో సాగుదారుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఆయిల్ ఫెడ్ ఈ మేర నిర్ణయం తీసుకుంది. రైతులకు గరిష్ఠ లబ్ధి చేకూర్చడమే లక్ష ్యంగా మంత్రి తుమ్మల నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, ఆయిల్ ఫెడ్ ద్వారా మెరుగైన ధర లభించేలా చర్యలు చేపట్టారు. అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం సాగుదారులపై పడకుండా సంస్థ తీసుకున్న ఈ నిర్ణయం క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తోంది. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును భారీగా విస్తరించి, రైతులను ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలపాలన్న మంత్రి సంకల్పం ఈ ధరల పెరుగుదలతో మరోసారి స్పష్టమైంది. ఆయిల్ ఫెడ్ ప్రకటించిన ఈ భారీ ఊరటపై రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా పాత ఖమ్మం, నల్గొండ వంటి జిల్లాల్లో సాగుదారులు వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చొరవ చూపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పలుచోట్ల రైతులు మంత్రి చిత్రపటాలకు క్షీ రాభిషేకాలు చేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. తాము కోరకముందే రికార్డు స్థాయిలో ధర పెరిగేలా కృషి చేసి తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన మంత్రికి ఎప్పఫొటో:0501 సమావేశంలో అధికారులు టికీ రుణపడి ఉంటామని వారు భావోద్వేగంతో చెబుతున్నారు. ఈ ధరల పెంపుతో రానున్న రోజుల్లో మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు

# పజాపాలన గ్రామ సభలపై సమీక్ష సమావేశం

**దమ్మపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో నిర్వహించనున్న గ్రామసభలపై గురువారం నుండి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామసభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్, మహాలక్ష్మి ్మ పథకం, చేయూత పెన్షన్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు బీమా, ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు, సన్న రకం వరికి బోనస్, గృహ జ్యోతి వంటి పథకాల గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలని తెలిపారు. అలాగే గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామసభలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్ర రెడ్డి, తహసీల్దార్ రామ్ నరేష్, ఏఓ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రవి, ఎంఇఓ జగపతయ్య, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు**

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**
పట్టణంలోని 44వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ కార్యాలయం లో గాంధీనగర్ మంచి నీళ్ల పైపు లైను వెయ్యాలని మేనేజర్ సత్యనారాయణ కి గాంధీనగర్ వాసులతో కలసి ఆయన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విసంపల్లి దుర్గాభవాని ఇల్లు నం. 11321 నుండి బానోత్ నాగమణి ఇల్లు నం. 11324 వరకు, అలాగే చింతల చెరువు భాగ్యలక్ష్మి ఇల్లు నం. 11324 నుండి నూనావత్ శారద ఖాళీ స్థలం వరకు ఉన్న రెండు బజార్లలో అనేక సంవత్సరాలుగా తాగునీటి సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై స్థానిక అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్రాంత ప్రజలందరూ రోజువారీ కూలి పనులు చేసుకొని



జీవించే సాధారణ కుటుంబాలకు చెందినవారని, తాగునీటిని కొనుగోలు చేసి వినియోగించుకునే పరిస్థితి లేదని తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలంలో నీటి కొరత మరింత తీవ్రంగా మారుతోందని అన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గాంధీనగర్ ప్రాంతంలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని, అప్పటివరకు తాత్కాలికంగా ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాలాజీ, కొత్తపల్లి విజయ్, జర్పుల బాలు, చింతల చెరువు శ్రీకాంత్, బానోత్ నాగేశ్వరావు , భూక్యా వెంకటేష్, భూక్యా మహేష్, జర్పుల కార్తీక్ లు పాల్గొన్నారు.

## ఘనంగా వాజివాహన ధ్వజస్తంభ, కుంభాబిషేకం పూజలు

**- అయ్యప్ప స్వామిని దర్శించుకున్న కొత్వాల దంపతులు...**

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**



తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం వాజివాహన ధ్వజస్తంభ కుంభాబిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజస్థంభానికి, బలిపీఠాలకు ఇత్తడి కవచాలు అమర్చారు. దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, పూజారులు బృందావనం నర్సింహమూర్తి, నగేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో



మంగళవారం, బుధవారాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలలో దేవస్థానం కమిటీ చైర్మన్ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కమీషనర్ కొడారు సుజాత, దేవాలయం కమిటీ నిర్వాహకులు కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, కాల్వ భాస్కర రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, వేంకటేశ్వరస్వామి శ్రీనివాసాగిరి (గుట్ట) కమిటి అధ్యక్షులు కొత్తా వెంకటేశ్వరరావు, చావా కిషోర్, పలువురు కార్పొరేటర్లు, ఉత్సవ నిర్వాహకులు కేశబోయిన కోటేశ్వరరావు, మారుతి నాగేశ్వరరావు, బేతంశెట్టి వెంకట్, రాము, రామాచారి, చారి, బాబూ చారి, మహేష్ కుమార్, మల్లాల నాగేందర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఈఎంటీ దినోత్సవం...

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**
24 గంటలు అహర్నిశలు కష్టపడుతూ ఘటన జరిగిన కొన్ని నిమిషాల వ్యవధిలో క్షతగాత్రులకు అత్యవసర సేవలు అందిస్తున్న 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో బుధవారం ఈఎంటీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజిరుద్దిన్, భద్రాద్రి జిల్లా సమన్వయకర్తలు సతీష్, మనోహర్‌ఆ దేశానుసారం జిల్లాలో 108 సేవలు ప్రతి మండలానికి అందుబాటులో ఉండీ సేవలు అందిస్తున్న 108 సిబ్బంది రోడ్డు ప్రమాద బాధితులకు గర్భిణీ స్త్రీలకు పలు రకాలైన దీర్ఘకాలిక వ్యాధులతో సతమతం అవుతున్న ఎందరో రోగులకు అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్స అందిస్తూ గోల్డెన్ అవర్లో ఆసుపత్రికి చేరుస్తూ కొన్ని వేల మంది ప్రాణాలను కాపాడటం జరుగుతుంది. మీరు సేవలను




గుర్తించి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2వ తారీఖు జాతీయ ఈ ఎం టి డే దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని చెప్పారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుంది

**- మత సామరస్యంతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్**



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**
ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని, భక్తి మార్గం మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని నాయకులు పేర్కొన్నారు. పాల్వంచ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదని, అవి క్రమశిక్షణను, సామాజిక బాధ్యతను నేర్పే కేంద్రాలని అభివర్ణించారు.



సమాజ హితం కోసం నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని, అదే నిజమైన భక్తి అని వారు ఉద్ఘాటించారు. అయ్యప్ప స్వామి కృపతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు సాబీర్ పాషా, మూడ్ గణేష్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో గొర్లె నరేష్, ప్రసాద్, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక సభలను సద్వినియోగం చేసుకోండి

**- జూలూరుపాడు ఎంపీడీవో తాళ్లూరి రవి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జరగనున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ 2వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చించడం జరుగుతుందనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్తు), రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం, సబ్సిడీ గ్యాస్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు అర్హులైన ప్రజలు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు.

## మండల వైద్యాధికారినికి ఘనంగా వీడ్కోల సన్మానం

**- ఉన్నత చదువులకై బదిలీపై వెళ్తున్న వైద్యురాలు**

**- ఆస్పత్రి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వైద్యురాలు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య



కేంద్రంలో పనిచేస్తున్న మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా కు వీడ్కోలు సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉన్నత చదువులు (పీజీ) నిమిత్తం బదిలీపై వెళ్తున్న తనూజా ను మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... డాక్టర్ తనూజా 2023 నుండి ఇక్కడ విశేష సేవలందించారని కొనియాడారు. వైద్య సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతాలైన ఎర్రబోడు, వలస ఆదివాసీలకు వైద్యం అందించడంలో ఆమె కృషి మరువలేనిదన్నారు. అదేవిధంగా అంకితభావంతో పనిచేసి రోగుల మన్ననలు పొందారని ప్రశంసించారు. ఆసుపత్రి అభివృద్ధిలో డాక్టర్ కనకం తనూజా, డాక్టర్ వెంకట ప్రకాష్, ఈ ఇద్దరు డాక్టర్ల పాత్ర మరువలేనిది అన్నారు. సిబ్బందిని కుటుంబ సభ్యుల్లా చూసుకుంటూ జాతీయ స్థాయి గుర్తింపు వచ్చేలా ప్రోత్సహించారని తెలిపారు. తనూజా పీజీ పూర్తి చేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు, డాక్టర్ తనూజా ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రాకేష్, డాక్టర్ శేఖర్, చంద్రుగొండ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వెంకట ప్రకాష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, బి హరికృష్ణ, హెల్త్ సూపర్వైజర్స్, ఎస్ పూర్ణారావు, ఎం బుజ్జమ్మ, విజయ్ శ్రీ, హాస్పటల్ స్టాఫ్, ఎంఎల్.హెచ్ పీస్, సిస్టర్స్, ఆశా కార్యకర్తలు, పాల్గొని సన్మానించారు.

# మధిర అంటే ముందు భయం తరువాత సంతోషం

**- జూనియర్‌లు సీనియర్‌లతో కలిసి పనిచేయాలి**

**- బార్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జడ్జి దీప్తి వేములు**



**మధిర ఏప్రిల్1 ప్రభాతవార్త:** మధిర కోర్టులో పనిచేయాలంటే ముందు భయం గా ఉండేదని ప్రస్తుతం సంతోషంగా ఉన్నదని మధిర ప్రిన్సిపల్ జూనియర్ మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దీప్తివేముల అన్నారు. బుధవారం మధిర బార్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా చావలి రామరాజు ఇతర సభ్యులచే సీనియర్ న్యాయవాది సీ.గోపాల్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దీప్తివేముల మాట్లాడుతూ మధిర కోర్టులో విధులు నిర్వహించేందుకు తొలుత భయంగా ఉండేదని ఆ తర్వాత చాలా సంతోషం తో ఉంటున్నామన్నారు. మధిర కోర్టు చాలా చిన్నదని పలువురు సీనియర్ న్యాయవాదులు అందరితో సమన్వయంతో ముందుకు సాగుతారు అన్నారు. కోర్టులో జూనియర్లు సీనియర్ల సలహాలను పాటిస్తూ కోర్టు ప్రాధాన్యతను పెంపొందించాలని అన్నారు. అలాగే బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు కార్యవర్గం సహచర న్యాయవాదులందరి తో సమన్వయంగా ఉంటూ మధిర కోర్టు ఉన్నతిని పెంచేందుకు దోహదపడాలని అన్నారు. కోర్టులో న్యాయవాదుల సంఖ్య పెరిగేలా బార్ కృషి చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు వెంకట యాదవ్, రాఘవులు, వైరా ఏసిపి సారంగపాణి పలువురు సీనియర్ న్యాయవాదులు హాజరయ్యారు.




# ఇటుక బట్టీలలో బాల కార్మికుల వెట్టి చాకిరి

**- బట్టీలలోనే బాల్యాన్ని గడుపుతున్న చిన్నారులు**

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**

**- ముదిగొండ కేంద్రంగా ఇష్టారాజ్యంగా బట్టీల నిర్వహణ**

**- కూలీలకు కనీస సౌకర్యాలు లేవు**

**- శిశుసంక్షేమ శాఖ నిర్లక్ష్యం**

**- వ్యాపారులకు స్థానిక నాయకుల అండదండలు..?**

**- పలు రోగాల బారిన చిన్నారులు**

**- ఇతర రాష్ట్రాల నుంచి కూలీల రాక**

**- ప్రభుత్వ ఆదాయానికి గండి**

**- నిబంధనల తుంగలో తొక్కిన ఇటుక బట్టీల వ్యాపారులు**

ముదిగొండ, ఏప్రిల్ 01 (ప్రభాతవార్త):



ముదిగొండ పారిశ్రామిక ప్రాంతాల్లోని వ్యవసాయ భూముల్లో ఇటుకల తయారీ వ్యాపారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. వ్యవసాయ భూమిని వ్యాపార అవసరాలకు ఉపయోగించాలంటే రెవెన్యూ అనుమతులు, మట్టి రవాణాకు గనులశాఖ అనుమతులు, కూలీలకు గుర్తింపు కార్డులు కార్మికశాఖ ద్వారా తప్పనిసరిగా పొందాలి. అయితే ఇవేమీ పట్టించుకోకుండా వ్యాపారులు లాభాలకే ప్రాధాన్యత ఇస్తూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.ఇటుక బట్టీల వద్ద చిన్నారులు సైతం పనులు చేస్తుండగా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వినియోగం జరుగుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది.

**- నిబంధనల పట్టింపే లేదు..**

ముదిగొండ కేంద్రంలోని ఖమ్మం రోడ్డుకు సమీపంలోనే ఇటుకల తయారీ బట్టీలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. ఈ వ్యాపారానికి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పిడి చేయాల్సి ఉన్నప్పటికీ అది జరగడం లేదు. గనులశాఖ అనుమతులు, కార్మికులకు గుర్తింపు కార్డులు, బీమా సౌకర్యాలు కల్పించడం వంటి నిబంధనలు పూర్తిగా విస్మరించబడ్డాయి. సంబంధిత అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తుండడం చర్చనీయాంశమైంది.

**- బట్టీలలో బందీలుగా చిన్నారుల జీవితాలు**

ముదిగొండ రెవెన్యూ పరిధి, ఖమ్మం రూరల్ ప్రాంతాల్లో ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన కూలీలు బతుకుదెరువు కోసం కుటుంబాలతో కలిసి బట్టీలకు చేరుకుంటున్నారు. సుమారు నలభై కుటుంబాలు ఇక్కడ పనిచేస్తున్నట్లు సమాచారం. వీరికి అవసరమైన వసతులు



కల్పించాల్సిన బాధ్యత బట్టీ యజమానులపై ఉన్నప్పటికీ, ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో పూర్తి నిరక్ష ్యం కనిపిస్తోంది.శిశుసంరక్షణ శాఖ అధికారులు కూడా స్పందించకపోవడంతో చిన్నారులు విద్య, ఆరోగ్య పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బట్టీలలోనే బాల్యం గడుపుతూ అనేక రోగాల బారిన పడుతూ వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది.

**- ఆ నాయకుడు మా చుట్టమే మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు**

**- రెచ్చిపోతున్న వ్యాపారులు..**

ఇటుక బట్టీల నిర్వాహకులు స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ అధికారులు తనిఖీలకు వచ్చినా, స్థానిక నాయకుల జోక్యంతో లేదా అక్రమ లావాదేవీలతో సమస్యలను పరిష్కరించుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**- అక్రమంగా చెట్ల నరికివేత - ఫారెస్ట్ శాఖ మౌనం**

ఇటుక బట్టీలు కాల్చేందుకు భారీగా కలపను అక్రమంగా తెచ్చుకుంటున్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు అటువైపు చూడకపోవడం విడ్డూరంగా మారింది. కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వాలు చెట్లు నాటాలని ప్రచారం చేస్తుంటే, మరోవైపు వ్యాపారులు అక్రమంగా చెట్లను నరికి లాభాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో అక్రమంగా చెట్లను నరికే వారిపై ఫారెస్ట్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తేనే ఈ దందాను కొంతమేరకు అరికట్టవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**- ప్రభుత్వ ఆదాయానికి గండి - నిబంధనల ఉల్లంఘు..**

అక్రమంగా విద్యుత్ వినియోగం, అనుమతులు లేకుండా మట్టి తవ్వకం వంటి చర్యల ద్వారా ప్రభుత్వానికి లక్షల రూపాయల ఆదాయం నష్టం కలుగుతోందని స్థానికులు అంటున్నారు. అలాగే బట్టీలలో పనిచేసే కూలీల పిల్లలను సమీప పాఠశాలల్లో చేర్పించాలనే నిబంధనలను కూడా పూర్తిగా విస్మరించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ బట్టీలపై చర్యలు తీసుకుని, చిన్నారుల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తును రక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# ఫోటోలకే పరిమితమైన నాయకత్వం..?

**- కార్యకర్తల కష్టాలపై నిర్లక్ష్యం పనులు చేయకుండా ప్రచారానికి ప్రాధాన్యం**

**- స్వలాభాల కోసం పరుగులు**

ముదిగొండ, ఏప్రిల్ 01 (ప్రభాతవార్త):

గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు తమ కార్యకర్తల సమస్యలను పట్టించుకోవడం లేదని మండలంలోని పలు గ్రామాల కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు పూర్తిగా వెనుకంజలో ఉన్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఏదైనా కొత్త పథకం అమలులోకి వస్తే, నాయకులు తమ ఫోటోలను జతచేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని కార్యకర్తలు అంటున్నారు. కానీ అదే సమయంలో కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో మాత్రం పెద్దగా శ్రద్ధ చూపడం లేదని ఆరోపిస్తున్నారు. వ్యక్తిగత స్వలాభాల కోసం అధికారులతో ఎలా దగ్గర కావాలి, ఏ పనిలో ఎంత లాభం వస్తుందనే అంశాలపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని మండలంలో చర్చ జరుగుతోంది. గెలిచిన తర్వాత కార్యకర్తలను పట్టించుకోకుండా వదిలేయడం, వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం నాయకత్వంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.కార్యకర్తల సమస్యలను గుర్తించి, అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కారం చూపే నాయకులు అరుదుగా కనిపిస్తున్నారని వారు అంటున్నారు. ముదిగొండ మండలంలో కొద్ది మంది నాయకులు మినహా మిగతా వారంతా వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యారని విమర్శిస్తున్నారు.ఓట్లు వేయాల్సిన సమయంలో మాత్రమే కార్యకర్తలను గుర్తు చేసుకునే నాయకులు, ఇతర సమయాల్లో వారిని పట్టించుకోవడం లేదని కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడైనా కార్యకర్తలను పిలిచి వారి కష్టసుఖాలను తెలుసుకోవాలని, వారికి అండగా నిలవాలని కోరుతున్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్ పత్రాలు దగ్గం

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలంలో బుధవారం సీఐటీయు



ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ పత్రాలను స్థానిక అంబేద్కర్ సెంటర్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిన మోడీ కార్మిక హక్కులను కాలరాసేందుకు ఏప్రిల్ 1న ప్రారంభించారని అన్నారు. ప్రధాని మోదీ తీసుకొచ్చిన కార్మిక కోడ్‌లను రద్దు చేసే వరకు సిఐటియు రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు. బిజెపి మోదీకి వ్యతిరేకమని చెప్పే రాష్ట్ర పాలకులు సైతం మోదీ అడుగులో అడుగు వేస్తూ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. నూతన కోడ్‌లతో పని భద్రత తగ్గిపోవడంతో పాటు పనిచేసే చోట మహిళలకు కూడా రక్షణ లేకుండా పోతుందన్నారు. కార్మిక సమస్యలపై ప్రశ్నించేందుకు యూనియన్లను లేకుండా చేసే విధంగా కోడ్లను తయారు చేశారని ఆరోపించారు. మోదీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక కోడ్‌ల వద్ద నిరసన కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎన్ వి ఎస్ నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు లంకా శ్రీనివాస్, సిఐటియు నాయకులు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

### - నూతన అధ్యక్షుడిగా జుగల్ కిషోర్ ఖండెల్వాల్



**కొత్తగూడెం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు మంగళవారం రాత్రి స్థానిక సూర్య ప్యాలెస్ హోటల్‌లో నిర్వహించారు. అసోసియేషన్ సభ్యుల సమక్షంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ ఎన్నికల ద్వారా రాబోయే మూడు సంవత్సరాల కాలానికి (ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2029 వరకు) కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జుగల్ కిషోర్ ఖండెల్వాల్ , వర్కింగ్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శిగా ఏలిపిద్ది శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా పల్లపోతు శ్రీనివాసు (వాసు) ఎన్నిక కాగా, ఇతర కార్యవర్గ సభ్యులను కూడా సభ్యుల సమ్మతితో నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... జిల్లా రైస్ మిల్ పరిశ్రమ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, సమగ్ర పురోగతికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. సభ్యులందరూ కొత్త కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

## బార్ ఉపాధ్యక్షురాలిగా భాధ్యతలు చేపట్టిన పర్వీన్

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** కొత్తగూడెం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 2026 27 ఎన్నికలు గత నెల 26 న జరిగాయి. ఈ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ 1గా పోటి చేసి ఘన విజయం సాధించిన సీనియర్ మహిళ న్యాయవాది షేక్ షాజహాన్ పర్వీన్ నేడు భాధ్యతలు స్వీకరించారు. గత 16 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో ఉన్న షాజహాన్ పర్వీన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కోర్టు మొట్టమొదటి ఉపాధ్యక్షురాలు గా గెలిచి చరిత్ర సృష్టించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు చేతులు మీదిగా నియమకం పత్రం అందుకున్న పర్వీన్ తనపై నమ్మకం తో తనకు ఓటువేసి గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభ్యున్నతి కోసం న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని షాజహాన్ పర్వీన్ తెలిపారు.

## ప్రజా పోరాటాల స్ఫూర్తిని ఇంటింటికి తీసుకెళ్తాం...

### - ఇంటింటికి సిపిఐ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### - వందేళ్ల పోరాట చరిత్ర కలిగిన పార్టీకి అండగా నిలవాలి

### - ప్రజలకు అండగా నిలబడి ప్రజా సమస్యలపై పోరాడుతాం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ప్రజా పోరాటాల స్ఫూర్తిని ఇంటింటికి తీసుకెళ్తామని, ఆ దిశగా పార్టీ కార్యకర్తలు నడుం బిగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో ఖఇంటింటికి సిపిఐఖ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటింటికి సిపిఐ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష యంగా ముందుకు సాగుతామని వివరించారు. వందేళ్ల పోరాట చరిత్ర కలిగిన పార్టీకి ప్రజలు అండగా నిలవాలని, ప్రతి గడపకు వెళ్లి కమ్యూనిస్టుల పోరాటాలను, త్యాగాలను ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అండగా నిలబడి వారి సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు పక్షం రోజుల పాటు ఈ కార్యక్రమం ఉధృతంగా కొనసాగుతుందని తెలిపారు. పేదల పక్షాన నిలబడే పోరాటాల పార్టీకి ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, సామాన్యుల హక్కుల సాధనకై సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ పదిహేను రోజుల ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామంలోని ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వై ఉదయ్ భాస్కర్, కందుల భాస్కర్, జి.వీరాస్వామి, భూక్యా దస్రు, ఎస్ కె ఫహీమ్, కుమారి హన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

### - నిరుపేద పోడు సాగుదారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

### - సర్వే పూర్తయిన భూములకు పట్టాల జారీ చేయాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**లక్షీ ్మదేవిపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** నిరుపేదలైన పోడు భూముల సాగుదారులను అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేయొద్దని, పేదలకు ఉపాధి లేకుండా చేసే చర్యలకు స్వస్తిచెప్పి సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా అటవీశాఖ అధికారికి వినతిపత్రం అందించి పోడు రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ..బందెగిరి నగర్‌ఖితోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏజెన్సీ గ్రామాల పరిధిలో ఏళ్లుగా భూమిని నమ్ముకుని బతుకుతున్న పేదల సాగు భూముల్లో కందకాలు తవ్వుతూ, మొక్కలు నాటుతూ వారి ఉపాధిని దెబ్బతీయడం అన్యాయమని అన్నారు. అనాదిగా పేదల సాగులో ఉన్న పోడు భూములకు తక్షణమే చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని కోరారు. జిల్లాలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పోడు భూముల సర్వే పూర్తయినప్పటికీ, అర్హులైన పేదలకు హక్కు పత్రాలు ఇవ్వడంలో అధికారులు నిరక్ష ్యం వహిస్తున్నారని ధ్వజమెత్తారు. సర్వే పూర్తయిన ప్రతి ఎకరాకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, పేదలు స్వేచ్ఛగా సాగు చేసుకునే వెసులుబాటు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొత్తగా పోడు చేసే విధానాన్ని సిపిఐ మొదటి నుండి వ్యతిరేకిస్తోందని, అయితే తరతరాలుగా పోడుపైనే ఆధారపడి జీవిస్తున్న గిరిజన, గిరిజనేతర పేదలకు మాత్రం కచ్చితంగా హక్కు పత్రాలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అటవీ చట్టాల పేరుతో పేదల పొట్ట కొట్టాలని చూస్తే సహించేది లేదని, సాగుదారులకు రక్షణ కల్పించే వరకు సిపిఐ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు తమ వైఖరి మార్చుకోకపోతే జిల్లా వ్యాప్తంగా పోడురైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బండి నర్సింహా, తాటి ఎల్లయ్య, సున్నం పాపారావు, ఆదిలక్షి ్మ, వెంకటేశ్వర్లు, కుంజా వెంకటేష్, పడిగె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## స్థల సమీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### - అనుమతుల పురోగతిపై సమీక్ష

### - సమీక్షలో జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**



జిల్లాలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలు మరియు ఏటీసీ కళాశాలల నిర్మాణానికి సంబంధించి స్థల సమీకరణ, అవసరమైన అనుమతుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులతో ఐడీఓసీ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థల ఏర్పాటుకు సంబంధించిన స్థల సమీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. విద్యా రంగ అభివృద్ధికి ఈ సంస్థలు ఎంతో కీలకమని అన్నారు. అనుమతుల జారీ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు లేకుండా శాఖల మధ్య సమన్వయం పెంపొందించాలని, ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించి పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. సంబంధిత భూముల విషయంలో ఎలాంటి వివాదాలు లేకుండా సమగ్ర పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, అశ్వరావుపేట తాసిల్దార్ రామకృష్ణ, ఈ సెక్షన్ సూపరింటెంట్ స్వర్ణలత, రామవరం ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో చలి వేంద్రం ప్రారంభం...

**రుద్రంపూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**



వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ రహదారి విజయవాడ జగదల్పూర్ రోడ్డు బస్టాండ్ పక్కన చలివేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ బానోత్ కేస్లీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రజలు, ప్రయాణికులు వేసవి కాలంలో తాగునీటి కొరత లేకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. హైవే మార్గంలో రోజూ ప్రయాణించే వారికి ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. గ్రామపంచాయతీ సభ్యులు కూడా ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోటరాజు,వార్డ్ సభ్యులు ఫయాజ్, ధరావత్ నాగమణి, పంచాయతీ గుమస్తా సలీం, సిబ్బంది రాజేష్, మోహన్, మల్లేశ్వరి , రమా,విజయ, తదితరులుపాల్గొన్నారు గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని చలివేంద్రం ప్రారంభోత్సవాన్ని అభినందించారు. వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ చర్యను గ్రామస్థులు ప్రశంసించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ నరేందర్ కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# 46 డివిజన్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర మేయర్





**గాంధీచౌక్, ప్రభాతవార్త, ఏప్రిల్ 01:**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సుమారు 29.50 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు సిమెంట్ రోడ్లు పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే మంత్రి తుమ్మల ధ్యేయం అని అన్నారు. స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో మంత్రి తుమ్మల రాజీ పడరని గుర్తుజేశారు. ప్రభుత్వ పథకాల అమలులో అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి ,సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల కి మేయర్కి కమిషనర్ కి మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. మున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కురుమ సంఘం అధ్యక్షుడు మరాటి రమేష్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం రమేష్, శాలివాహన సంఘం అధ్యక్షుడు శనిగరం ఉప్పలయ్య, రజక సంఘం అధ్యక్షుడు గోనెల రవిశంకర్ నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, కాటం యాదయ్య, జెట్ట కృష్ణయ్య, బాల్దె నాగేశ్వరరావు, ఎమ్మే రామకృష్ణ, మోటె పాపులు, దయ్యాల రాం మల్లేశం, కెమిడి శ్రీనివాస్, మంగ యాదయ్య, బిజ్జ నరసింహ స్వామి, మరాటి యాదయ్య, తుపాకుల మధు, చిందం సైదులు, ఎమ్మే రాంబాబు, ఏనుగు వినయ్, మోటె కుమార్, చల్లా సైదులు, కర్రె జనార్ధన్, ఊటుకూరి ఆంజనేయులు, మోటె ప్రవీణ్, రుద్ర సదానందం ఇంజనీరింగ్ అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఇరిగేషన్ సిఇకి గెజిటెడ్ అధికారుల అభినందనలు

**ఖమ్మం ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన మంగళంపూడి వెంకటేశ్వరరావు కి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి, కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో కార్యవర్గ సభ్యులు, మేకల గోపాలకృష్ణ, మోదుగు వెంకటేశ్వర్లు, బి హరీష్, సతీష్, భాస్కర్, డాక్టర్ బూరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణిలో అంధత్వ నివారణ వారోత్సవాలు

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

త్రివేణి ఉన్నత పాఠశాలలో అంధత్వ నివారణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుండి 7 వ తారీకు వరకు అంధత్వ నివారణ వారోత్సవాలు పాఠశాలలో జరుపుతామని, ఇలాంటి అవగాహన సదస్సులు పిల్లలకి అవసరమైన సలహాలు సూచనలు ప్రముఖ డాక్టర్ల ద్వారా తెలియజేస్తామని తెలిపారు . అదేవిధంగా ప్రముఖ కంటి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నంద నందన్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు దీర్ఘ దృష్టి, హ్రస్వ దృష్టికి సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మనకున్న పంచ



జ్ఞానేంద్రియాలలో కన్ను అతి ముఖ్యమైనదని, అలాగే ప్రతి ఒక్కరు కూడా చరవాణి వాడేటప్పుడు స్క్రీన్ టైం తక్కువ చేసుకున్నట్లైతే కంటి చూపు మెరుగవుతుందని తెలియజేశారు. ఈ వారోత్సవాలలో పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రణాళిక

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం
- రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**

రబీ (యాసంగి) సీజన్ 202526 నందు ఖమ్మం జిల్లాలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు





ప్రణాళిక సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రబీ సీజన్ 202526 లో ఖమ్మం జిల్లా పరిధిలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉంటుందని, రైస్ మిల్లర్లు కనీసం లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దింపుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి గన్ని సంచుల సేకరణ సమయంలో చెక్ చేసి నాణ్యత అంశం సర్టిపై చేసిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. మిల్ పాయింట్ వద్దే గన్ని సంచుల నాణ్యత పరిశీలన ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం రవాణా సంబంధించి పెండింగ్ బకాయిల బిల్లు సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారాక్వాట్ గడ్డి మందు నిషేధించిన రాష్ట్ర ప్రభుత్వం

- నిషేధించిన గడ్డి మందు అమ్మితే కఠిన చర్యలు
- మంత్రి తుమ్మల

**ప్రభాతవార్త వ్యవసాయం ఏప్రిల్ 1:** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రమాదకరమైన గడ్డి మందుగా గుర్తించబడిన వినియోగం నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో పారాకాట్ గడ్డి మందును నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరం జారీ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలియజేశారు ఈ ఉత్తర్వులు నేటి నుంచి అమల్లోకి వచ్చి తదుపరి 60 రోజుల పాటు పారాకాట్ గడ్డి మందు అమ్మకాలపై పూర్తి నిషేధం అమల్లో ఉంటుందని వెల్లడించారు. బుధవారం వ్యవసాయ, ఉద్యాన శాఖ, ఆయిల్ హెడ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పారాకాట్ గడ్డి మందు వరి, పత్తి, మొక్కజొన్న, ద్రాక్ష, కూరగాయల సాగులో కలుపు నియంత్రణ కోసం విస్తృతంగా వినియోగిస్తున్నప్పటికీ ఇది అత్యంత విషపూరితమైనదని పేర్కొన్నారు ఈ మందు పొలాల్లో పిచికారి చేసే సమయంలో చర్మంపై కానీ, కళ్ళల్లో కానీ పడటంతో తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్న తో పాటు మరణాలు కూడా సంభవిస్తూనే తెలియజేశారు అంతేకాకుండా క్షణికావేశం లో లేదా ప్రమాదవశాత్తు దీనిని తాగడంతో రాష్ట్రంలో ఇప్పటి వరకే 1167 మంది మరణాలు నమోదు అయినట్టు వైద్య విభాగం వెల్లడిస్తుంది. దీనికి సమర్థమైన విరుగుడు మందు లేకపోవడం కూడా మరణాల సంఖ్య పెరగడానికి కారణమని వివరించారు మనిషి శరీరంలోనికి ప్రవేశించినప్పుడు జీర్ణకోశ, శ్వాసకోశ, నాడీ వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేసి శరీరా అవయవాలను క్రమంగా పనిచేయకుండా చేసిందన్నారు. ఇది మనుషుల ఆరోగ్యానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్రమైన హాని కలిగిస్తుందని పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో పారాకాట్ గడ్డి మందు అమ్మకాలు నిల్వలు, పంపిణీ మరియు వినియోగంపై తక్షణం నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించారు ఆన్లైన్లో ద్వారా పరాకాట్ విక్రయాలను కూడా పూర్తిగా నిలిపి వేయడానికి విజిలెన్స్, సైబర్ క్రైమ్, అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిఘా పెట్టాలని అధికారులకను ఆదేశించారు నిబంధనలు ఉల్లంఘించి ఈ గడ్డి మందు అమ్మకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులందరూ పారాకాట్ గడ్డి మందుకు బదులుగా ప్రత్యామ్నాయ గడ్డి మందులను వినియోగించాలని సూచించారు.

## చికెన్ షాపులు బంద్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:**



రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాపులు బంద్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చికెన్ షాపు యజమానులు చికెన్ షాపులు బంద్ చేసి బుధవారం నిరసన వ్యక్తం చేస్తున్నారు. పౌల్ట్రీ కంపెనీలు తమ మార్జిన్ను కేజీకి రూ.30కి పెంచాలని చికెన్ షాపు యజమానులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కేజీకి రూ.26లు మార్జిన్ ఉండగా, ఇటీవల పూర్తిగా తగ్గించడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని యజమానులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు నల్లగట్ల రాము, పొదిల రామారావు, జమలయ్య, ధర్మరాజుల వెంకటనారాయణ, కంచర్ల రాఘవేంద్రరావు(రాజు), నాగరాజు, గోపాలకృష్ణ, సుగుణరావు, రంజిత్, వెంకటయ్య, శ్రీను, గురు, జానీ తదితరులు పాల్గొన్నారు...

## మణుగూరు ఏరియాలో 92 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్**



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 01:
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ ఏడాది 92శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జిఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది సంస్థ మణుగూరు ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 114 లక్షల90 వేల టన్నులకు గాను 105 లక్షల 35వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాదించిన్నట్లు, ఏరియా నుంచి 109 లక్షల 82 వేల 850 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 170 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 134.71లక్షల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందని 84శాతం నమోదైనట్లు తెలిపారు. ముఖ్యంగా మణుగూరు ఏరియాలో ఈ ఏడాది ఎక్కువ శాతం వర్షాలు కురవడం, పని చేసే యంత్రాలు పాతవి కావడం, మైన్స్ కు కేసిహెచ్ కి దూరం పెరగడం వలన బొగ్గు ఉత్పత్తితోపాటు సరఫరా కూడా తగ్గింది అన్నారు. సమిష్టి కృషి తో సంస్థ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు శ్రమించినప్పుడికి బొగ్గు ఉత్పత్తి,ఓబి వెలికితీతలో వెనుకబడ్డామని తెలిపారు.. ఈ సమావేశంలో ఏరియా ఎస్ ఓ టూ జీఎం బి. శ్రీనివాసచారి, ఏజిఎం(ఐఈడి)సిహెచ్ రాంబాబు, డీజీఎం(పర్సనల్ ) ఎస్. రమేష్, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , డివైసిఎంఒ జ్యోతిర్మై, డిజిఎం(ఓసీ స్టోర్స్) పి. రామకృష్ణ, క్వాలిటీ హెచ్ఓడి నాగ రమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, ఎస్ఈ(ఈఅండ్ ఎం), ఏరియా వర్క్ షాప్ శోభన్ బాబు, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సీనియర్ (ఐటి) ప్రోగ్రామర్ సాయిల సురేశ్ పాల్గొన్నారు.




## నల్ల బ్యాడ్జీలతో నిరసన



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 01:
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈ నెల ఒకటో వ తేదీని బ్లాక్ డే గా నిరసిస్తూ ఏరియా హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని మైన్స్, డిపార్ట్ మెంట్ ల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను పూర్తిగా వ్యతిరేకించాలని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత కోరారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్పకు ప్రత్యేక పూజలు

**- అయ్యప్ప గురుస్వాములు, భక్తుల ఆధ్వర్యంలో అన్నప్రసాదం**

**- మణికంఠుడిని దర్శించుకొని పులకించిన భక్తజనం**





మణుగూరు ప్రభాతవార్త, ఏప్రల్ 1:
మణుగూరు పట్టణంలో బుధవారం శ్రీ మణికంఠ స్వామి చైత్ర మాస ఉత్తరా నక్షత్రం జన్మదిన వేడుకలను మండలంలోని అయ్యప్ప పీఠాల గురుస్వాములు, భక్త జనుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వేదికలో ఉదయం నుంచి అర్చకులు ఉప్పల శ్రీకర్, అద్వైత్ శర్మలు శ్రీ ధర్మశాస్త్ర యైన అయ్యప్పస్వామికి ప్రత్యేక కలశ పూజలు, విగ్రహానికి అష్ట దశ ద్రవ్యాలతో అభిషేకాలు, అష్ట దిక్పాలకులు లోకాన్ని రక్షి ంచే దేవతల మంత్రోచ్చారణతో హోమం జరిపించారు. తొలుత అర్చకులు గణపతి మంత్రోచ్చరణతో ఉత్సవ మూర్తుల విగ్రహాలను ప్రతిష్టించి పుష్పాలతో అభిషేకం చేసి పూల మాలలు వేసి కన్నుల పండువగా అలంకార ప్రియుడిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వడ్డించిన వంటకాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని పీఠాల గురుస్వాములు, భక్త జనుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదంను 3 వేల మందికి పైగా భక్తులు, పురజనులు స్వీకరించి స్వామి వారి కృపకు ప్రాతులయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మైత్రి గ్రూప్స్ అధినేత వెంకటరెడ్డికి ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:



మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమైక్య అధ్యక్షుడు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాని కొమ్ము వెంకటరెడ్డి (మైత్రి గ్రూప్స్ అధినేత )ని ఘనంగా సన్మానించారు. నూతనంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సానికొమ్ము వెంకటరెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రెడ్డి సంక్షేమ సమైక్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్ అసోసియేషన్ లో మరిన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షి ంచారు. ఈ కార్యాక్రమంలో సామ శ్రీనివాస రెడ్డి ,ఉడుముల తిరుపతిరెడ్డి,సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (బీ ఎస్ ఎన్ ఎల్ )కీసర శ్రీనివాసరెడ్డి ,గుర్రం వెంకటరెడ్డి, శీరపు గణేష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి (రైస్ మిల్), గ్యాస్ కొండారెడ్డి గాయం అవినాష్ రెడ్డి, బంకు శ్రీనివాసరెడ్డి, రెడం శివశంకర్ రెడ్డి, శ్యామల అశోక్ రెడ్డి, దేవి రెడ్డి ఆది రెడ్డి, సారం పెల్లి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

**- మహా అన్నదాన కార్యక్రమం**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు**

అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 01:





అశ్వాపురంమండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా మండల అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప జన్మదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్న నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, ప్రజలు హాజరై స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులందరూ క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు ప్రముఖులు దోసపాటి పిచ్చేశ్వరరావు,వేములపల్లి రమేష్,చింతిర్యాల దక్షి ణ కాశి శనీశ్వర ఆలయ ధర్మకర్త కాజా. శ్రీనివాసరావు నిరంతరం అయ్యప్ప స్వామి మాల ధరించే గురు స్వాములు చింటూ,ఏడుకొండలు, రమణయ్య,గాజుల రాము, నల్లపాటి సత్యనారాయణ, తుపాకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ఐదో తరగతి ప్రవేశాలకు బ్యాటరీ టెస్ట్ నిర్వహణ



భద్రాచలం,ప్రభాతవార్త:
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న క్రీడా పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి బాల బాలికలకు బ్యాటరీ టెస్టు నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం తెలిపారు. కిన్నెరసాని, కచేనపల్లి క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాలబాలికలకు తొమ్మిది రకాల బ్యాటరీ టెస్ట్ నిర్వహించామని తెలిపారు. కచేనపల్లి క్రీడా పాఠశాల బాలికలు 40 మంది, కిన్నెరసాని క్రీడా పాఠశాల బాలురు 40 మందిని ఎంపిక చేసి ఐదవ తరగతిలో ప్రవేశం కల్పించడం జరిగిందని అన్నారు.

## తాగునీటికి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేస్తున్నాం: ఆర్డబ్ల్యూఎస్ డీఈ



పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 01: మండల పరిధిలోని ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మ దేవ్ తెలిపారు.ఈ సందర్భంగా పోట్లపల్లి, తోగూడెం గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ పైప్లైన్ పనులను ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మ దేవ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి నిరంతర తాగునీటి సరఫరా కల్పించడమే ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. మిషన్ భగీరథ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిస్కారం కోసం అధికారులు, సర్పంచులు,సెక్రటరీ లు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు.పనుల నాణ్యతపై రాజీ పడకుండా,నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్థానిక ప్రజలు సైతం పనులకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో పోట్లపల్లి సర్పంచులు మద్దెల సమ్మయ్య,తొగ్గుడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు అచ్చ నవీన్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాద లోకానికి తీరని లోటు

**- మేకల దుర్గారావుకు బార్ ఘన నివాళి**

**ఇల్లందు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**
ప్రముఖ సీనియర్ న్యాయవాది మేకల దుర్గారావు మృతి ఇల్లందు న్యాయవాద రంగానికి తీరని లోటని ఇల్లందు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఆయన దశదిన కర్మల సందర్భంగా బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో సంతాప సభ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ మాట్లాడుతూ దుర్గారావు మరణం అత్యంబాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తన సుదీర్ఘ న్యాయవృత్తి జీవితంలో అనేక మందికి సేవలు అందించడంతో పాటు, సీనియర్ న్యాయవాదిగా జూనియర్లకు మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. అందరితో కలుపుగోలుగా ఉండే ఆయన స్వభావం, స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించే గొప్ప వ్యక్తిత్వం అందరికీ



ఆదర్శమని పేర్కొన్నారు. దుర్గారావు చిత్రపటానికి పూలమాలలు వేసి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వృత్తి పట్ల నిబద్ధత కలిగిన సీనియర్ సహచరుడిని కోల్పోయినందుకు న్యాయవాదులు మౌనం పాటించి తమ సంతాపాన్ని ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఏపీపీ నర్సింగ్, అనిల్, బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# మద్దతు ధరల కోసం ముందస్తు చర్యలు

**- ఇల్లందు మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

**ఇల్లందు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**




రైతులకు మద్దతు ధరలు కల్పించే దిశగా ఇల్లందు మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. బుధవారం రేపల్లెవాడ, కొమరారం, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఈ కొనుగోలు కేంద్రాలను ఆయనప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసినసమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో రైతుల పంటలు దళారుల చేతుల్లోకి వెళ్లిన తర్వాతే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారని విమర్శించారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు నష్టం కలగకుండా



ముందుగానే సమీప ప్రాంతాల్లోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిందనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం పెరిగిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బట్టి విక్రమార్కుల సహకారంతో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై అందిస్తున్నామని, వరి పంటకు రూ.500 బోనస్, రైతు భరోసా, రుణమాఫీ, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మరుట్ల ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

**టేకులపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలం రామచంద్రుని పేట గ్రామపంచాయతీ మురుట్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఎల్ఈడి టీవీ, కుర్చీలు, టేబుల్, విద్యార్థులకు ప్లేట్స్, గ్లాసులు బాన్వి ప్రహర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండర్ రేష్మ అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు వాసం సువర్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, పాఠశాల అభివృద్ధికి మెరుగు శ్రీనివాస్ విశేష సేవలు

**- బానోతు లక్ష్మి**

**టేకులపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**
టేకులపల్లి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మెరుగు శ్రీనివాస్ పదవి విరమణ కార్యక్రమంలో లో టేకులపల్లి కాంప్లెక్స్ సెక్రటరీ బాణోత్ లక్ష్మి , ప్రాథమిక పాఠశాలలు కాంప్లెక్స్ పరిధి ఉపాధ్యాయులందరూ పాల్గొని సాలువాతో సత్కరించి బొకే బహుకరించారు ఈ సందర్భంగా ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, మెరుగు శ్రీనివాస్ 35 సంవత్సరాలూ విద్యారంగానికి సేవాలు అందించారని వేలాది మంది విద్యార్థులకూ నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోసించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. మెరుగు శ్రీనివాస్ బోధనలో నైపుణ్యం, క్రమశిక్షణ,



విద్యార్థులు పట్ల చూపిన అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలిచాయన్నారు. పాఠశాల విద్యా ప్రమణాలు పెంచడంలో అతను చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణయమైన పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సతీమణి కి చిరు బహుమానం, శాలువుతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ టీచర్లు భూటసింగ్ , విరాన్న , మంగిలాల్, రాంబాబు , రాజేష్ , బలరామ్, సుజాత , వాళ్ళమ్మ , హత్తిరం పాల్గొన్నారు.

# ఆకుకూరలు, కూరగాయలు విత్తనాల పంపిణి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:** మండల పరిధిలోనిపడమట నర్సాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉద్యానవన శాఖ అధికారి వసంత ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ సంఘం లక్ష్మి ్ర కుమారి చేతులు మీదుగా రైతులకు ఆకుకూరలు, కూరగాయల విత్తనాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో రైతులు తమ ఇంటి పెరటిలో వారి కుటుంబానికి సరిపడా ఆకుకూరలు, కూరగాయలు పండించుకోవాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వంద శాతం రాయతీతో రైతులకు విత్తనాలను అందించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే రాయతీని ఆర్హులైన ప్రతి రైతు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హారిక, రైతులు తెల్లబోయిన నాగేశ్వరావు, కోటేరు లక్ష్మి ్ర, గోపి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**- ఇల్లందులో బ్లాక్ డే విజయవంతం**

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఏప్రిల్ 1న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన బ్లాక్ డే ఇల్లందులో విజయవంతమైంది. సింగరేణి, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, హమాలి,టైల్స్,వివిధ రంగాల కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కొత్త బస్టాండ్ సెంటర్లో కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ జీవో కాపీలను దగ్ధం చేశారు. ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయకార్యదర్శి ఎం.డి.రాసుద్దిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఏ.నబి, తి ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, టి యు సి ఐ ఇల్లెందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామ్ సింగ్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ యాజమాన్యాల ప్రయోజనాల కొరకు 29చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించిందని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలు చేయడం వలన కార్మికుల మౌలిక జీవనాధార హక్కులైన కనీసవేతనం, సమానపనికి సమాన వేతనం, 8గంటల పని హక్కు, సమ్మె హక్కు, యూనియన్ల ఏర్పాటు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. కార్మికులకు రక్షణ, లేబర్ అధికారుల పర్యవేక్షణ ఉండదని అన్నారు. కావున కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, పాత కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో డిటి కిషోర్ గారికి మరియు ఏఎల్ఓ కార్యాలయంలో ప్రతినిధి బృందం వినతిపత్రాలు





సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు తోడేటి నాగేశ్వరరావు, కొప్పుల శ్రీనివాస్, తొగర సామెల్, డి.మోహన్ రావు, సి ఐ టి యు నాయకులు తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్, మహీముద్, నాగరాజు, ఏఐటీయుసీ నాయకులు జె.మోజెస్, ఈర్ల రవి, సుమన్, రవిశంకర్, బి. సదానందం, టి యు సి ఐ నాయకులు ఎస్కే.యాకుబ్ షావలి, నాయిని రాజు, పాయం వెంకన్న, శ్రీరామోజు శేషయ్య, కె.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అంకిత్

## పాఠశాలల్లో భోజనం పరిశీలన

## మీ పిల్లలకు ఇలానే భోజనం పెడతారా.?

## సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

*దమ్మపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం దమ్మపేట మండలంలో విస్తృత పర్యటన చేసి తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. "మీ సేవ" ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షి ంచారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?" అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్‌మేకర్ కూర సరిగా ఉడక పోవడం, రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిరక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన

*దమ్మపేట రూరల్ ఏప్రియల్ 1 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో పొట్ట రాముడు ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమంలో అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ



గురుమూర్తి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పేదవాడు ఇంటికల సాకారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. లబ్ధిదారులకు సకాలంలో బిల్లు చెల్లిస్తూ పేదవాడు ఇంటికల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏడో వార్డు సభ్యురాలు కాకా సీత, పంచాయతీ కార్యదర్శి పృధ్వి, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు

*దమ్మపేట రూరల్ ఏప్రియల్ 1 ప్రభాతవార్త :*

అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామ భద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకొని వేకువ జాము నుండి



భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజాలు చేశారు. ఈ పర్వది నాన్ని పురస్కరించుకొని అయ్యప్ప భక్తులు ఉపవాసం ఉండి స్వామివారి ఆశీస్సులు పొందారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం, కుసుమ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ధారా యుగంధర్, జంగాల సర్వేశ్వరరావు,గురు స్వామి రంజిత్, శ్రీనివాసరావు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశాల వద్ద టియుసిఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

నాలుగు లేబర్ కోడ్స్ అమలును నిరసిస్తూ బుధవారం అశ్వారావుపేటలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌వద్ద టియుసిఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా పారిశ్రామిక వర్గాలకి అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మిక వర్గాన్ని దోపిడి కి గురి చేసే విధంగా వారి హక్కులకు భంగం కలిగే విధంగా చూస్తుందన్నారు. ఈ క్రమంలో నాలుగు లేబర్ కోడ్స్ ను ఏప్రిల్ 1 నుండి భారతదేశ వ్యాప్తంగా అమలులోకి తేవడానికి కార్మిక వర్గం నిరసించాలని ఈ కోడ్స్ రద్దయ్యే వరకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు టి శోభారాణి, నార్లపాటి, దుర్గ, ఎం నాగమణి, ప్రసన్న, తగరం అలివేలు, నార్లపాటి ప్రసన్న, గడ్డిపాటి మహేష్, వెంకటకృష్ణ, శిరీష తదితరులు పాల్గొన్నారు.



# 10వ వార్డులో ముమ్మరంగా ప్రజాపాలన పనులు

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

ప్రజా పాలనను ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో చేపట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అశ్వారావుపేట పురపాలక సంఘం పరిధిలో శుభ్రత కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు ఆధ్వర్యంలో ఎసఆర్ నగర్‌లో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి చెత్తను తొలగించి, డ్రైనేజీలలో పేరుకుపోయిన మురుగును శుభ్రం చేశారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మిండా హరిబాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటిస్తేనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం అని ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దోరెపల్లి కరుణ, దయాకర్, వీరన్న, మస్తాన్, రాజ్ కుమార్ తదితర స్థానికులు పాల్గొన్నారు.



# జనగణనకు ఎన్యూమరేటర్లను పారదర్శకంగా నియమించాలి

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండలంలో చేపట్టే జనగణనకు ఎన్యుమరేటర్‌లను పారదర్శకంగా నియమించాలని పిఆర్‌టియు నాయకులు కోరారు. గురువారం శాఖ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రామినేని రాంప్ర సాద్, బివి సత్యనారాయణలు తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులను జనగణన కోసం వివిధ హోదాల్లో నియమించాల్సి ఉన్నందున మండల విద్యాశాఖ నుండి సీనియారిటీ జాబితా సేకరించాలని సీనియర్లను మాత్రమే నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు బాధ్యులు ఉమామహేశ్వరరావు, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశంలోనే 108 సేవలు అగ్రస్థానం

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

ప్రాణాలను కాపాడడంలో 108 సేవలు భారతదేశంలో అగ్రస్థానంలో నిలిచాయని డిస్ట్రిక్ట్ మేనేజర్ నజరుద్దీన్, ప్రాజెక్ట్ మేనేజర్ మనోహర్ అన్నారు. బుధవారం దమ్మపేట 108 అంబులెన్స్ ను ఆకస్మికంగా సందర్శించారు. నేషనల్ ఈఎంటి డే సందర్భంగా 108 సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అత్యవసర వైద్య సేవలలో 108 సేవలు ప్రముఖ స్థానం సంపాదించాయన్నారు. ప్రమాదాలు, గుండెపోటు,ప్రసవ అత్యవసరాలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో వేగంగా స్పందిస్తూ అనేక ప్రాణాలను రక్షి స్తున్నాయన్నారు. ఒక్క ఫోన్ కాల్తో అందుబాటులోకి వచ్చే ఈ సేవలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రజలకు చేరువయ్యాయని, సమయానికి ప్రాథమిక చికిత్స అందించడం ద్వారా రోగులను కాపాడడంలో 108 సేవలు కీలకంగా నిలుస్తున్నాయన్నారు. ఈ సేవలో పని చేసే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్, డ్రైవర్లు అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్నారని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా సేవలందిస్తూ స్ఫూర్తిని చాటుతున్నారని అన్నారు. దమ్మపేట అంబులెన్స్ సేవలను, వాహనాల నిర్వహణ అత్యవసర స్పందన విధానాలను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్నారని వారిని అభినందించారు. ఉద్యోగుల అంకితభావం, సేవ స్ఫూర్తిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల ప్రాణాలను కాపాడే ఈ సేవలో పని చేసే ప్రతి ఇఎంటి సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ప్రజలకు భవిష్యత్తులో ఇదేవిధంగా సేవలు కొనసాగించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో దమ్మపేట 108 సిబ్బంది, ఈఎంటిలు రాము, రమేష్, రాజేష్, పైలెట్ లు లాల్ సింగ్, వెంకట్, రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మేనేజర్లు మనోహర్ ,సతీష్ లు



# గ్రామ సభల్లో పూర్తిస్థాయి నివేదికలు ఇవ్వాలి

## గ్రామ సభలకు విస్తృతస్థాయి ఏర్పాట్లు

## ప్రతి గ్రామ సభలో ప్రత్యేక అధికారి

*కారేపల్లి ఏప్రిల్ 01 ప్రభాతవార్త*

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు గురువారం జరగబోయే గ్రామ సభలకు విస్తృతమైన ఏర్పాట్లు చేశామని ఆయా గ్రామపంచాయతీలో పూర్తిస్థాయి నివేదికలు సమర్పించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యదర్శులకు సమావేశాన్ని



నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసింగరేణి మండలం నందలి (41) గ్రామ పంచాయతీ లకు ఒక అధికారి/ సిబ్బందిని "ప్రత్యేక అధికారి" గా నియమించుట జరిగిందన్నారు. అట్టి అధికారిసిబ్బంది వార్కి కేటాయించిన గ్రామ పంచాయతీ నందు అనుబంధములో చూపిన సమయం ప్రకారం ది 02.04.2026న గ్రామ సభ నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన,చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని అన్నారు.మండల స్థాయి సమావేశం ఈనెల 16వ తారీఖున నిర్వహించబడుతుందన్నారు.ఈ గ్రామ సభలను రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించి సభను ప్రారంభించాలని అన్నారు.గ్రామ సభలో సర్పంచ్ తో పాటు పాలకవర్గం,అధికారులు,ప్రజలు హాజరవ్వాలని సూచిం చారు.ఈ సభలో సీఎం సందేశాన్ని చదివి వినిపించి ప్రభుత్వం సాధించిన విజయాలు,ఆరు గ్యారెంటీల పై అవగాహన కల్పించి, పథకాలకు అర్హులను గుర్తించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యల కోసం ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేసి పరిష్కారాలపై కార్యచరణ రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు ,,సూపరిండెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నాయకులుగా నియమితు లైన అరెం రవి, షేక్ ఫత్తే మహమ్మద్ ను అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్అరెం రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులుషేక్ ఫత్తే మహమ్మద్ ను



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం అభినందించారు.జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన అరెం రవి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులైన షేక్ ఫత్తే మహమ్మద్ కు శాలువా కప్పి సత్కరించారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని,పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య వారికి సూచించడం జరిగింది.

# యూజర్ ఛార్జీల పెంపు పట్ల టిజిఎంఎఫ్ హర్షం

*తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*

పౌర సేవలకు సంబంధించి యూజర్ ఛార్జీలు పెంచడం కోసం టిజిఎంఎఫ్ చేసిన పోరాట ఫలితంగా తెలంగాణ వ్యాప్తంగా మీ సేవ ఆపరేటర్లకు ఫలితాన్నిచ్చాయి. గత 9 సంవత్సరాల నుండి యూజర్



ఛార్జిలు పెంచకపోవడంతో పౌర సేవల ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటుండగా టిజిఎంఎఫ్ నాయకులు నిర్విరామ పోరాటాలు చేసి, గత నవంబర్ నెలలో ఐటి శాఖా మంత్రి డి. శ్రీధర్‌బాబుతో సమావేశం ఏర్పాటు చేసి మీ సేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రికి విన్నవించగా ఆయన హామీ మేరకు యూజర్ ఛార్జీలు పెంచుతూ ఈఎస్‌డి కమీషనర్ బుధవారం ఉత్తర్వులు జారీచేయడంతో టిజిఎంఎఫ్ అధ్యక్షుడు బి. శంకర్, కార్యదర్శి ఎం.డి. మోయిన్, రాయల ఉదయ్‌కుమార్, ముఖేష్, ఎర్రోళ్ళ బాలరాజు ఈఎస్‌డి కమీషనర్ రవికుమార్‌ను కలిసి సన్మానించిన అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆపరేటర్ ఈ కార్యక్రమం విజయవంతంలో భాగస్వామ్యం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఖమ్మం జిల్లా కమిటి హర్షం...

టిజిఎంఎఫ్ పోరాట ఫలితంగా యూజర్ ఛార్జీలు పెంచుతూ కమీషనర్ ఉత్తర్వులు జారీచేయడంతో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామిశెట్టి శ్రీనివాసరావు, జాజం శ్రీనివాసరావు, ఎండి బహదూర్, నల్లపురెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, తూమాటి మధు రాష్ట్ర కమిటికి అభినందనలు తెలిపారు. యూజర్ ఛార్జీల పెంపు విషయంలో రాష్ట్ర కమిటికి ఉమ్మడి ఖమ్మం జిల్లా మీ సేవ ఆపరేటర్ల కృషి ప్రధానం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# 20 ఏళ్లుగా వెలగని వీధి దీపాలు....

## 8 వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య కృషితో విద్యుత్ కల నెరవేరిన శుభవేళ

*వైరా టౌన్ ఏప్రిల్ 01 (ప్రభాత వార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు బంకు కాలనీ.ఓ వీధిలో వీధి దీపాలు లేక 20 ఏళ్లుగా. ఆ వీధి విద్యుత్ కాంతుల వెలుగు జాడ లేక.చీకట్లోనే ఉంది.ఆ వీధిలోని కుటుంబాలు చుట్టూ ఉన్న చెట్టు పుట్టల నుండి.విష సర్పాలు సంచారంతో బిక్కు బిక్కున జీవించాల్సిన పరిస్థితి వారిది నూతనంగా ఎన్నికైన ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించి మానవత్వంతో స్పందించారు.వీధి దీపాలు వెలిగేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీధి దీపాల ఏర్పాటుకు కావలసిన సామాగ్రిని సమకూర్చారు.ఎట్టకేలకు చిలకా చిన్న కోటయ్య కృషితో ఆ వీధిలో వీధి దీపాల వెలుగుతో ఆ వీధి లోనే కుటుంబాల కళ్ళల్లో వెలుగు కాంతులు విరజిల్లాయి కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య వీధిలోని లైట్లను స్విచ్ ఆన్ చేసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు..20 ఏళ్లుగా తాము పడుతున్న పరిస్థితిని గుర్తించి.సమస్యను పరిష్కరించి న కౌన్సిలర్ చిలకా చిన్నకోటయ్యకు ఆ వీధి కుటుంబాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సిపిఎం నేత తమ్మినేని వీరభద్రం ను పరామర్శించిన కామేపల్లి మండల నాయకులు

*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ను నాయకులు బు ధవారం పరామర్శించారు.ఈ సందర్భం గా వారు ఆరోగ్య వివరాలను అడిగి తెలు సుకున్నారు.తమ్మినేని త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గికృష్ణ,సీనియర్ నాయకులు వింజం నాగభూషణం,పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీనివాస్,మండల నాయకులు సకినాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# అంకమ్మ జాతర షురూ...

*తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఐదు రోజుల పాటు జరిగే అంకమ్మ మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మల తిరునాళ్ళ జాతర బుధవారం



ప్రారంభమైంది. బుధవారం ఉదయం మామిడి తోరణాలు కట్టి అమ్మవారికి భక్తులు, చీరలు సారెలతో మొక్కులు తీర్చుకున్నారు. గురువారం అమ్మవార్లకు ఉయ్యాల కార్యక్రమం రాత్రి జలబిందెలతో ఊరేగింపు, శుక్రవారంకుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం, రాత్రి 9 గంటలకు పూల కప్పెర, ఊరేగింపు, శనివారం అన్నదాన కార్యక్రమంతో పాటు బోనాల సమర్పించడం జరుగుతుందని, నిర్వాహకులు దొడ్డాశ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకోనున్నారు.

# పినపాక ముస్లిం బజార్‌లో మంచినీటి బోర్ ప్రారంభం

*తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పినపాక గ్రామంలోని ముస్లిం బజార్‌లో నూతనంగా నిర్మించిన బోర్‌ను సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో బోరు ప్రారంభించడంతో నీటి సమస్య పూర్తిగా పరిష్కారమైందని, తాగు నీటి ఎద్దడి నివారణకు గ్రామంలో తన శక్తి మేరా కృషిచేస్తానని గుర్రం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కొమ్మినేపల్లిలో క్షయ వ్యాధి శిబిరం

*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

క్షయ వ్యాధి బారిన పడిన వారు ప్రభు త్వం ఉచితంగా అందించే మందులను ఆరు నెలల పాటు వాడితే వ్యాధి తగ్గిపో యి ఆరోగ్యవంతంగా ఉంటారని డాక్టర్ కొండూరి హారిక అన్నారు.కామేపల్లి మం డలం కొమ్మినేపల్లి గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తెమపరీక్షలను బుధవారం 85 మందికి డాక్టర్, సిబ్బంది నిర్వహించారు.మొబైల్ ఎక్స్రే యూనిట్ ద్వారా తక్షణమే ఫలితాలు వ చ్చే విధముగా టిబి క్యాంపు ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించారు.డాక్టర్ హారిక యూనిట్ ను ప్రారంభించారు.అనంత రం టీబీ లక్షణాలను రోగులు, ప్రజలకు వివరించారు.రెండు వారాలకు మించిన జ్వరము,ఆకలి లేకపోవడం, బరువు తగ్గ డం,ఎప్పటికీ నీరసం,అలసటగా ఉండ డం,రాత్రి సమయంలో జ్వరం రావడం, తెమడతతో పాటు రక్తము చారలు పడ డం అని తెలిపారు.ఇటువంటి లక్షణాల గల వారు తెమడ పరీక్ష,ఛాతి ఎక్స్రే తీయ డం వలన వారిలో ఏదైనా పాజిటివ్ వస్తే వాళ్లకు చికిత్స చేయడంతో పాటు ఆరు నె లల వరకు మందులు ఉచితముగా ప్రభు త్వం అందజేస్తుందని తెలిపారు.అదే వి ధంగా ఆరు నెలల వరకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున వారికి పోషకాహారం కొరకు డబ్బులను వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపా రు.ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియో గం చేసుకోవాలని కోరారు.వైద్య ఆరోగ్య శాఖ సలహాలు సూచనలు కూడా పాటిం చాలన్నారు.ఈ శిబిరంలో సర్పంచ్ డి.అ నురాధ, హెచ్ ఈ ఓ కె.వెంకటేశ్వర్లు, ఎం ఎల్ హెచ్ పి నాగమణి, హెల్త్ సూపర్వై జర్ లు నరేంద్ర నాయక్, రాధాకృష్ణ, హెచ్ వి ఎం లక్ష్మి ్మ,టిబి సూపర్వైజర్ విజయ కుమారి,హెల్త్ అసిస్టెంట్ ఎం . శ్రీనివాస్, పి.మల్లికార్జున రావు,నవత అంజమ్మ,జిల్లా క్షయ నివారణ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీని బలోపేతం చేస్తూనే మహాలక్ష్మి పథకం అమలు..

**- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి...**

**- సత్తుపల్లి డిపోలో మహాలక్ష్మి సంబరాలు...**

సత్తుపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళా సాధికారతకు ఎంతో ఉపయోగకరంగా మారిందని, ఆర్టీసీని బలోపేతం చేస్తూనే పథకం అమలు చేస్తోందనిసత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో రూ.10వేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా అయిన సందర్భంగా బుధవారం సంబరాలు నిర్వహించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేయడంతో ఈ చారిత్రాత్మక మైలురాయి సాధ్యమైందని, ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా మణులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళల కోసం మహాలక్ష్మి పథకం ప్రారంభించామని, దీంట్లో భాగంగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించామని గుర్తు చేశారు. ఆర్టీసీని బలోపేతం చేయటానికి చర్యలు తీసుకుంటూనే, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి ఉచిత ప్రయాణ మొత్తాన్ని ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతగానోఉపయోగపడుతోందని, బస్సు చార్జీలలో మిగిలిన మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకునే వెసులుబాటు కలిగిందన్నారు. మహిళా సాధికారతలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణలో కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందనన్నారు.ఉచిత ప్రయాణంతో మహిళలకు డబ్బులుమిగులుతున్నాయన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని ఎమ్మెల్యే అన్నారు. పెరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో కలిసి ఎమ్మెల్యేభారీ కేక్ కట్ చేసివివిధరోడ్లలోసుదీర్ఘకాలంగా ప్రయాణిస్తున్న మహిళామృతులను ఆమె ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఎండి రెహనా కమల్ పాషా, కౌన్సిలర్లు విరివాడ అపర్ణ, ఎండీ.నసీమా షరీఫ్, ఉప్పు నాగమణి, మట్టా దేవమణి, నాయకులు గాదె చెన్నారావు,ఆర్టీసీ సత్తుపల్లి డిఎం గురిజాల లక్ష్మీనారాయణ, మెకానికల్ ఇంజనీర్ సిలివేరు సాహితీ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి,ఏడీసీలు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## ఏసీబీదెబ్బకుమున్సిపాలిటీలో అలజడి...

**- 22 కోట్లు బకాయిలపై సందేహాలు...**

**- రాష్ట్రస్థాయిలో మార్మోగుతున్న సత్తుపల్లి...**

**- ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఏసీబీ బృందం...**

సత్తుపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



సత్తుపల్లి మున్సిపాలిటీలో ఖమ్మం రేంజి యాంటీ కరప్షన్ బ్యూరో ఏసీబీ డి.ఎస్.పి వై రమేష్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులు గల బృందం మంగళవారం నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు దాదాపు 16 గంటల పాటు ఆకస్మికంగా దాడులు జరిపి ఆర్థికపరమైన రికార్డులు తో పాటు వివిధ రకాలరికార్డులనుపరిశీలించడంతో మున్సిపాలిటీలో అలజడి నెలకొంది. 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీకి రావలసిన 22 కోట్ల 23 లక్షల 25 వేల 204 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, ఏడు కోట్ల 99 లక్షల 23 వేల 655 రూపాయలే వసూలు అయినట్లు రికార్డులు చెప్తుండగా, మిగతా 14 కోట్ల 23 లక్షల 51 వేల 549 రూపాయలు విషయంలో ఆర్థిక సంవత్సరం పూర్తి అయిన ఆ లెక్కలు చూపించకపోయేటప్పటికి ఆ నిధులు వసూలు అయ్యాయా, అయితే ఆ నిధులు ఏమయ్యాయి లేదా వసూలు కాలేదా అనేది ఏసీబీ బృందానికి రికార్డులు పరిశీలనలో అనుమానాలు వ్యక్తం అయ్యాయి. రాష్ట్ర స్థాయిలోపెద్దమున్సిపాలిటీగా సత్తుపల్లి పేరు పొందడంతో ఈ మున్సిపాలిటీల్లో ఆర్థిక లావాదేవీలు విషయంలో ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ 18 మంది బృందం వచ్చి18 గంటలపాటుబృందంసోదాలు చేయటం రాష్ట్ర స్థాయిలోనే సత్తుపల్లి మారుమోగుతుంది.ఈ తనిఖీల్లో రికార్డులు ఆర్థిక, లావాదేవీలు పనులు, పెండింగు దరఖాస్తులు, తదితర కార్యాలయం మొత్తం పనితీరు పరిశీలించి ఈ దిగువ తెలిపిన లోపాలు గుర్తించి ప్రభుత్వానికి ఏసీబీ బృందం నివేదిక అందజేసింది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ పథకం (ఎల్ఆర్ఎస్) 2025 26 సంవత్సరానికి 16 కోట్ల44 లక్షల 15 వేల రూపాయలు వసూలు చేయాల్సింది ఉండగా, మూడు కోట్ల 36 లక్షల వసూలు చేశారు, మిగతా 13 కోట్ల ఎనిమిది లక్షల 15 వేల రూపాయలు వసూలు చేయలేదు. అలాగే ప్రాపర్టీ టాక్స్ (బిల్డింగులు గృహాలు తదితర వాటిపై) ఐదు కోట్ల 12 లక్షల 68 వేల రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, 4 కోట్ల 9 లక్షల 85 వేలు రూపాయలు వసూలు అయింది, మిగతా కోటి 2 లక్షల83 వేల రూపాయలు వసూలు కాలేదు. షాపింగ్ కాంప్లెక్స్ ల మీద 62 లక్షల 61 వేల 525 రూపాయలు వసూలు చేయాల్సింది ఉండగా, రూ 53 లక్షల 38 వేల6 55రూపాయలు వసూలైంది, మిగతా 8, లక్షల72 వేల 870 రూపాయలు వసూలు కాలేదు.ప్రకటనల(అడ్వర్టైజ్మెంట్ల) మీద రావలసిన ఆదాయం 3 లక్షల 80 వేల 679 రూపాయలు రావలసి ఉండగా వీటి మీద ఒక్క రూపాయి వసూలు చేయనట్లుగా తేలింది. పైన తెలిపినఆర్థిక లావాదేవీలు విషయం గురించి సిబ్బంది మొబైల్ ఫోన్లు పరిశీలించి అనుమానాస్పద లావాదేవీలను ఏసీబీ బృందం కనిపెట్టారు.మున్సిపాలిటీలోనే బిల్ కలెక్టర్, మేనేజర్, మొబైల్లలో తదితరులతో సంబంధం ఉన్నట్లు అనుమానాస్పద లావాదేవీలను గుర్తించారు. రికార్డుల నిర్వహణలో ఆదాయం వసూళ్లలో మరికొన్ని లోపాలు బయటపడ్డాయి వీటన్నిటిని మరింత లోతుగా విచారణ జరుపుతున్నట్లు అధికారిసెల్ ఫోను, రికార్డులు సీజ్ చేసిఏసీబీ బృందం ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులు ఎవరైనా సరే వాట్సాప్ నెంబర్ 944044 6106, గాని 10 64 నెంబర్ కి గాని ఫోన్ చేస్తే ఫిర్యాదు దారుని పేరు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డిఎస్పి వై రమేష్ తెలిపారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్

సత్తుపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు జలగం నగర్ లో జరుగుతున్న డ్రైనేజీ క్లీనింగ్ పనులను మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి రిహానా కమల్ పాషా బుధవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, మురుగునీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవార్డుల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చైర్ పర్సన్ రెహానా కమల్ భాష కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ స్వాతి గోపాలరావు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రావు , వార్డు ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## 144 లక్షల టన్నులు లక్ష్యాన్ని సాధించిన సత్తుపల్లి ఏరియా...

**- అధికారుల్ని అభినందించిన సింగరేణి డైరెక్టర్, జీఎంలు**

సత్తుపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జె.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసీలలో 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించిన 144 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను 148 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 103 సాధించినట్లు ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ (పి అండ్ పి) డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు, సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాసులు వెల్లడించారు. సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ సందర్భంగా డిపార్ట్మెంటల్ అధికారులు ఉద్యోగులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు అభినందించారు.సత్తుపల్లి ఏరియా లోని జేవియర్ ఓసీ 116 లక్షలకు గాను 120 లక్షల టన్నులు, కిష్టారం ఓసీ 28 లక్షలకు గాను 28 లక్షల టన్నులు వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను, జే వి ఆర్ సి హెచ్ పి కూడ 108 లక్షల టన్నులను రైల్వే ద్వారా రవాణా చేసి ఏరియా లోని అన్ని విభాగలలో 202526 కి నిర్దేశించిన లక్ష్యలని 100 సత్తుపల్లిఏరియాసాధించిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి 202627 నిర్దేశించిన లక్ష్యాన్ని కూడా సాదించాలి ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం బొల్లం శ్రీనివాస్ , జేవిఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్, కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ వి ఎస్ వి సునీల్ వర్మ, సిహెచ్ పి డి జి ఎం కె . సోమశేఖర్ రావు, ఏరియా ఇంజనీర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్, ఎం వెంకటేశ్వర రావు , జేవియర్ ఓసీ ప్రాజెక్ట్ ఇంజనీర్, డి. శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ కిష్టారం ఓసీ, యం. వి. రావు , జె వి ఆర్, ఎస్ ఓ ఎం, బిరాజేశ్వరరావు, జి. కళ్యాణ్ రామ్, ఏరియాలోని అన్ని విభాగంలో పనిచేస్తున్న అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ ల అమలు నిలుపుదల చేయాలి

పెనుబల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :




ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ మొత్తం కార్మిక వర్గానికి హానిచేసే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వి.ఎం.బంజర్ రింగ్ సెంటర్ నందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చలమాల విఠల్ రావు మాట్లాడుతూ కొత్తగా తీసుకుని వచ్చిన నాలుగు లేబర్ కోడ్ల అమలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ దేశమంతటా భారత కార్మిక సంఘాలు, ప్రాంతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 వ తేదీ చీకటి రోజు గా భావించి నిరసన ప్రదర్శనలు చేపట్టారు అని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్ ప్రైవేటీకరణ ఆపు చేయాలని, ప్రభుత్వమే విద్యుత్ సంస్థలు నడపాలని, డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శనలో హమాలి యూనియన్, రిక్షా కార్మికులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, చిట్టి మొదల కృష్ణ, మిట్టపల్లి నాగమణి, తాండ్ర రాజేశ్వరరావు, బాజీ, మిద్దె స్వామి, అన్నపరెడ్డి లక్ష్మయ్య, నాగయ్య, రాములు, చెన్నారావు, భవన నిర్మాణరంగం, కార్మిక సంఘం నాయకులు బుడ్డియ్య అలియాస్ శ్రీనివాస్, దొంతు. మాధవరావు, చందు, నాగరాజు పాల్గొన్నారు.

## మార్కెట్ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి తీరు పై విచారణ చేపట్టిన జిల్లా మార్కెటింగ్ డిఎం

### విచారణ నివేదికను రాష్ట్ర మార్కెటింగ్ డైరక్టర్ కు అందజేస్తా

### జిల్లా మార్కెటింగ్ డిఎం అబ్దుల్ ఆలీమ్ వెల్లడి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి పంతులు పై బుధవారం ఇక్కడి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు జిల్లా మార్కెటింగ్ డిఎం మహ్మమ్మద్ అబ్దుల్ ఆలీమ్ విచారణ చేపట్టారు. గత శనివారం మద్యం మత్తులో విధులకు హజరైన కార్యదర్శి పంతులు వ్యవహారం పై ఈ సమగ్ర విచారణ చేపట్టారు. మార్కెట్ కార్యదర్శి, సూపర్వైజర్ లతో ప్రత్యేక సమావేశంను ఆయన నిర్వహించారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే విధంగా జూనియర్ మార్కెట్ సూపర్వైజర్స్, కార్యాలయం సిబ్బందిని విడి విడిగా పిలిచి వారి అభిప్రాయాలను సేకరించారు. కార్యాలయంకు తరుచూ మద్యం సేవించి వస్తారా లేక కార్యాలయంలోనే మద్యం సేవిస్తాడా, ఏవరి వద్ద నుంచైనా డబ్బులు వసూలు చేస్తారా, సిబ్బంది పట్ల కార్యదర్శి తీరు ఎలా ఉంది,



ఆఫీస్ కు సమయపాలన పాటిస్తున్నాడా లేదా అని పలు విషయాలకు సంబంధించి అందరిని ఆయన వివరాలు అడిగి వారి అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా తీసుకున్నారు. అదే విధంగా చెక్ పోస్ట్ సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సైతం ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దాదాపు మూడు గంటల పాటు సమగ్ర విచారణ చేపట్టారు. కార్యాలయంలో సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవటం,జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవటంతో కార్యాలయంలో వర్గపోరు తీవ్రంగా నడుస్తున్నట్లు పలు విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ విషయం పై జిల్లా మార్కెటింగ్ డీయం మహమ్మద్ అబ్దుల్ ఆలీమ్ ను వివరణ కోరగా మద్యం సేవించి కార్యాలయం కు వచ్చిన ఘటన పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపట్టామని చెప్పారు. అధికారులను, సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకుని నివేదికను రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ కు అందించనున్నట్లు ఆయన చెప్పారు. తదుపరి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## తమ్మినేని పరామర్శించిన ఎన్జీఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల బృందం

*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రంను బుధవారం ఖమ్మం రూరల్ మండలం లోని తెల్లారుపల్లి గ్రామంలో గల వారి స్వగృహం నందు నేలకొండపల్లి ఎన్జీఆర్ ఫౌండేషన్



చైర్మన్ ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వెళ్లిపరామర్శించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు తీసుకొని డిశ్చార్జి అనంతరం స్వగ్రామం తెల్లారిపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం విధితమే. ప్రస్తుతం తమ్మినేని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడంతో మరి కొద్ది రోజులలో తిరిగి ఆయన పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని, జిల్లాలో పార్టీ పూర్వ వైభవం సాధించేందుకు పార్టీ శ్రేణులకు అవసరమైన దిశా నిర్దేశం చేయాలని వారు ఆకాంక్షి ంచారు. తమ్మినేని పరామర్శించిన వారిలో ఎన్జీఆర్ ఫౌండేషన్ బాధ్యులు పార్టీ నాయకులు చెరువు నరసింహారావు, గుత్త లక్షీ ్మనరసయ్య, ఎస్కె జమాల్, మంకెనపల్లి నరసింహారావు,!! ఎస్ కె అబ్దుల్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాల

*నేలకొండపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

పైనంపల్లి గ్రామం వద్ద గల ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ వేడుకల్లో పాలేరు మాజీ శాసనసభ్యులుకందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులు తెలగొర్ల వెంకట సాయి యాదవ్, భవాని దంపతు



లను ఆశీర్వదించారు. అలాగే, కొత్తూరు గ్రామానికి చెందిన నూతన వధూవరులు నాగలక్షి ్మ, లాలు దంపతులను, నేలకొండపల్లి గ్రామానికి చెందిన నూతన వధూవరులు నాగరాజు, ఊహ దంపతులను ఆయన అక్షి ంతలు వేసి ఆశీర్వదించారు. అంతేగాక, ఇటీవల అనారోగ్యానికి గురైన నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ మాజీ కార్యదర్శి గొలుసు రవిని పాలేరు మాజీ శాసనసభ్యులుకందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, మండల కార్యదర్శి వెన్నెబోయిన శ్రీను, బిఆర్ఎస్ మండల నాయకులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం లక్ష ్మయ్య, కార్యదర్శి ఎండి వాజిద్, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, మంగాపురంతండా మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, హుస్సేన్, స్థానిక గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు లింగం యలమంద, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, బిఆర్ఎస్ నాయకులు అనగాని నరసింహారావు, కొండ కనకప్రసాద్, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం పాల్గొన్నారు.




## సిపిఐ జిల్లా సమితి సభ్యుడిగా పాల్తియ శ్రీనివాసరావు ఎన్నిక

*నేలకొండపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*



సిపిఐ జిల్లా సమితి సభ్యుడు గా మంగాపురం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు పాల్తియ శ్రీనివాసరావు ఎన్నికైనారు. ఇటీవల జరిగిన సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు పాల్తియ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగాపురం గ్రామం నుండి సిపిఐ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి పాల్తియ శ్రీనివాసరావు చేస్తున్న కృషిని గుర్తించి సిపిఐ పార్టీ ఈ బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో సిపిఐ జిల్లా సమితి సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీ ఆశయ సాధన కోసం, పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా అధైర్య పడకండి.

### మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి.

*తిరుమలాయపాలెం ఏప్రిల్ 01 (ప్రభాత వార్త)*

ప్రభుత్వం లేనంత మాత్రాన కార్యకర్తలు అధైర్య పడద్దని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు, గోల్ తండా, రాజారం, గ్రామాలలో పలువురిని పరామర్శించారు. పిండిప్రోలు గ్రామంలోని ఉప సర్పంచ్!!!చామకూరి రాజు కూతురు చామకూరి విజ!!యప్రూటీ కి ఇటీవల శాస్త్ర చికిత్స చేసుకోగా కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గోల్ తండా లో మాజీ సర్పంచ్ బానోత్ పంతులు నాయక్ గుండెపోటుతో మృతి చెందగా అతని కుటుంబాన్ని ప్రారంభించారు. అనంతరం రాజారం గ్రామంలో మెట్టు వెంకన్న భార్య రాధా ఒకే వారం వ్యవధిలో ఇద్దరు గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆయన పరమశించారు. అనంతరం హస్నాబాద్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ తరఫున గెలుపొందిన సర్పంచ్లను ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సందర్భంగా హుస్నాబాద్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అరాచకాలను ఘర్షణలను ఆయనకు వివరించారు. బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఎవరు తొందరపడద్దని అధికారం ఎవరికి చేస్తాం కాదని త్వరలో మనమే అధికారంలోకి వస్తామని ఆయన వివరించారు ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని ఎవరు తొందరపడి ఘర్షణలకు పాల్పడుద్దని బిఆర్ఎస్ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, మండల పార్టీ కార్యదర్శి దేవరం దేవేందర్ రెడ్డి, నూతన సర్పంచులు కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి, బోడ మంజూ రవి, ఉపస ర్పంచ్ లు చామకూరి రాజు, షేక్ చందు, పరికపల్లి చంద్రశేఖర్ అసలాది ముత్త!!!య్యచామకూరి శరత్!!!చామకూరి సునీల్ చిట్టి!!!మాజీ సర్పంచ్ లు బోడ మంచ నాయక్, బండ్ల సురేష్ ఆలస్యం నాగేశ్వరావు, తమ్మెర రామ్మో హన్ రెడ్డి, బానోతు రంగా, మాజీ ఎంపిటిసి శంకర్, తీగల మేఘనా ధరావు!!!కొవ్వూరి సందీప్ రెడ్డి మోటపోతు!!!లపెద్ద శ్రీను మోట పోతు!!!ల చిన్న శ్రీను మాగి వెంకన్న తండా!!!అంజయ్య పల్లి వినోద్ పల్లి అశోక్ పల్లి నవీన్ వేల్పుల సైదులు ఉన్నం వెంకటేశ్వర్లు జక్కుల యాదగిరి పాసినేని శ్రీను కొత్తపల్లి మహేష్ జెప్పుల సీతారాములు బానోత్ వెంకన్న సైదా సయ్యద్ హుస్సేన్ సయ్యద్!!!రంగాపురం బాలకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.



## గోపె ఈశ్వర్ హఠాన్మరణం విషాదకరం..

### బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

*కూసుమంచి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల కేంద్రానికి చెందిన గోపె ఈశ్వర్ అతి చిన్న వయస్సులోనే హఠాన్మరణం చెందడం అత్యంత విషాదకరం అని బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండవాల్సిన సమయంలో యువకుడైన ఈశ్వర్ మరణవార్త కలచి వేసిందని ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం ఈశ్వర్ స్వగృహంలో ఉంచిన పార్ధివ దేహాన్ని సందర్శించి, పూల మాలతో నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్ధించినట్లు తెలిపారు.కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చేతి అందిన కొడుగు తమకు ఒక ఆసరాగా ఉంటాడు అనుకుంటే, ఇలా చిన్న వయసులోనే హఠాన్మరణం చెందడంతో కుటుంబసభ్యుల రోదనలతో గ్రామస్తులంతా కంటతడి పెట్టారు. నివాళులర్పించిన కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డితో పాటు, ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమణ, వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, అర్వపల్లి ఉపేందర్, మంద నవ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో హెల్త్ క్యాంప్ విజయవంతం

*కూసుమంచి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలపరిధిలోని గట్టుసింగారం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు బుధవారం ఆర్.బి.ఎస్.కె ఆధ్వర్యంలో బాలికలకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు హిమోగ్లోబిన్, సీపీఆర్, టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్బిఎస్కె డాక్టర్.రెహనా సుల్తానా మాట్లాడుతూ బాలికల్లో రక్తహీనత ఉన్న వారిని గుర్తించి, వారికి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తినాలని సూచించారు. అలాగే ప్రతి నెల బ్లడ్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. రక్తం పెరగడానికి తినాల్సిన ఆహార పదార్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్ కే బృందం ఫార్మసిస్ట్ రమేష్, ఏఎన్ యం సుజాత, ఎస్.ఓ అజితకుమారి, కేజీబీవీ ఏఎన్ఎం సరిత, ఇతర సిబ్బంది,



# అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలి

**అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అంకిత్...**




**కొత్తగూడెం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు లో భాగంగా గ్రామ సభలను విజయవంతగా నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపల్ పట్టణాల్లో వార్డు సభలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సభలకు హాజరయ్యే ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సభల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం ప్రతి శాఖ తమకు సంబంధించిన పథకాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ప్రజలకు వివరించాలని చెప్పారు. సభలు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా షామియానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గర్భిణులు, చిన్నారులకు వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. విద్యాశాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, వ్యవసాయ శాఖ రైతులకు లాభదాయక పంటలు, ఉద్యాన పంటలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి జిల్లాలో వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలను విజయవంతం చేయడం ద్వారా ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపడం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సభలకు సమయానికి హాజరై స్థానిక సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రామవరంలో జిల్లా సీనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యంలో ఈ నెల 4వ తేదీన ఉదయం 8 గంటలకు రామవరం, సాదన మైదానం , లో జిల్లా సీనియర్ అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే.మహీధర్ తేలిపారు. ఈ పొటిలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల 11 వ తేది హన్మకొండ, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగబోవు తెలంగాణ రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తామని తేలిపారు. ఈ ఎంపిక 20 సంవస్త్రాల లోపు బాలబాలికలకు, స్త్రీ, పురుషులకు,100,400, 800,1500,5000 మీటర్లు పరుగు పందెం పోటీలు, లాంగ్ జంప్, త్రిపుల్ జంప్, హై జంప్, షాట్‌పుట్, జావెలిన్, డిస్కస్, త్రో ఉంటయని .కావున జిల్లా లోని క్రీడాకారులు 4 వ తేది ఉదయం 8 గంటలకు రామవరం, సాథన, గ్రౌండ్ లో అథ్లెటిక్స్ కోచ్ రియాజ్ పాషా 8519842299 కు రిపోర్ట్ చేయాలనీ, వివరాలకు అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డి. మల్లికార్జున్ 9948601361 ను సంప్రదించాలని తెలిపారు.

## మణుగూరు ఏరియాలో 92 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్01:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ ఏడాది 92శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జిఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది సంస్థ మణుగూరు ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 114 లక్షల90 వేల టన్నులకు గాను 105 లక్షల 35వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాదించిన్నట్లు, ఏరియా నుంచి 109 లక్షల 82 వేల 850 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 170 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 134.71లక్షల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందని 84శాతం నమోదైనట్లు తెలిపారు. ముఖ్యంగా మణుగూరు ఏరియాలో ఈ ఏడాది ఎక్కువ శాతం వర్షాలు కురవడం, పని చేసే యంత్రాలు పాతవి కావడం, మైన్స్ కు కేసిహెచ్‌కి దూరం పెరగడం వలన బొగ్గు ఉత్పత్తితోపాటు సరఫరా కూడా తగ్గింది అన్నారు. సమిష్టి కృషి తో సంస్థ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు శ్రమించినప్పుడికి బొగ్గు ఉత్పత్తి,ఓబి వెలికితీతలో వెనుకబడ్డామని తెలిపారు.. ఈ సమావేశంలో ఏరియా ఎస్ ఓ టూ జీఎం బి. శ్రీనివాసచారి, ఏజిఎం(ఐఈడి)సిహెచ్ రాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , డివైసిఎంఓ జ్యోతిర్మై, డిజిఎం(ఒసీ స్టోర్స్) పి. రామకృష్ణ, క్వాలిటీ హెచ్ఓడి నాగ రమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, ఎస్ఈ(ఈఅండ్ ఎం), ఏరియా వర్క్ షాప్ శోభన్ బాబు, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సీనియర్ (ఐటి) ప్రోగ్రామర్ సాయిల సురేశ్ పాల్గొన్నారు.




## జైలు ఖైదీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణ

**ఖమ్మం. వైద్య విభాగం,మార్చి31 (ప్రభాతవార్త)**

వేసవి లో ఎందలకు ఖమ్మం జిల్లా జైలు వద్ద ఖైదీల కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధిఖారి డాక్టర్ డి. రామారవు , జిల్లా ఆస్పత్రుల వైద్య సేవల సమన్వయ అధిఖారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బస్తీ దవాఖాన రామన్నపేట సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఖైదీల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ఖైదీలకు అవసరమైన వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసంమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోనిక, నర్సింగ్ ఆఫీసర్, ఎం వి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆరోగ్య పర్యవేక్షకుడు మాణిక్యం, ఎ ఎన్ ఎం చిలకమ్మ మరియు జైలు వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది సహకారం అందించారు. ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

# ‘మీ సేవ’ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం

**సాంకేతిక సమస్యల నివారణ కోసం ఈ నిర్వహణ**

**ఛార్జీల పెంపు అమలు : ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరావు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** జిల్లాలో సర్వర్ నిర్వహణ పనుల నేపథ్యంలో ‘మీ సేవ’ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఏప్రిల్ 5వ తేదీ ఉదయం 8 గంటల వరకు సర్వర్ నిర్వహణ పనులు కొనసాగనున్నట్లు వెల్లడించారు. సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రతా వ్యవస్థల అప్‌గ్రేడ్, సాంకేతిక సమస్యల నివారణ కోసం ఈ నిర్వహణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కాలంలో సంబంధిత విభాగాలకు చెందిన అన్ని ఆన్లైన్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, వెబ్ పోర్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయబడతాయని తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలను ముందుగానే వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. నిర్వహణ పూర్తయిన అనంతరం సేవలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తెలిపారు. భవిష్యత్తులో వేగవంతమైన, అంతరాయం లేని సేవలను అందించేందుకు ఈ చర్యలు ఉపయుక్తమవుతాయని పేర్కొన్నారు. ఇక ‘మీ సేవ’ కేంద్రాల ద్వారా అందించే వివిధ ధ్రువపత్రాలు మరియు ఇతర సేవలకు సంబంధించిన సేవా ఛార్జీలను ప్రభుత్వం సవరించినట్లు తెలిపారు. సవరించిన ఛార్జీలు ఇవాళ్టి నుంచే అమల్లోకి వచ్చాయి. ఇప్పటివరకు రూ.35గా ఉన్న కనీస సేవా ఛార్జీని రూ.62కు పెంచినట్లు తెలిపారు. ‘ఏ’ కేటగిరీ సేవలకు రూ.62 చొప్పున, ‘బీ’ కేటగిరీ సేవలకు రూ.80 చొప్పున ఛార్జీలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అదనంగా కరెంటు బిల్లులు, ఈపాస్ సేవలు, బయోమెట్రిక్ సేవలు, డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన సేవలకు కూడా సవరించిన ఛార్జీలు వర్తిస్తాయని వెల్లడించారు. ప్రజలు ఈ మార్పులను గమనించి సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# బార్ అధ్యక్షులుగా కిరణ్ కుమార్ ముదల్కర్

**బాధ్యతల స్వీకరించిన కొత్త కార్యవర్గం**




**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ఇటీవల జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 30ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పాల్వంచ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కిరణ్ కుమార్ ముదలక్కర్ బుధవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు ఎన్నికల అధికారి పలివెల గణేష్ బాబు నుండి భాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ... న్యాయవాదులకు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరిని సమన్వయం చేసుకుంటూ,న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తానని,నూతన జిల్లా కోర్ట్ భవన నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.అనంతరం గెలుపొందిన బార్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 202627 సంవత్సరానికి అధ్యక్షుడిగా,ప్యానెల్ లో గెలుపొందిన వివిధ హోదాల్లోని సభ్యులు తమ పదవులకు వన్నె తెచ్చేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు. కిరణ్ కుమార్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు కాటూరి సంజీవ్ రావు, శషాజన్ పర్వీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గడిపెల్లి మహేష్, సంయుక్త కార్యదర్శి గడదాస్ నాగరాజు, గ్రంథాలయ కార్యదర్శి దొడ్డ ప్రసాద్, కోశాధికారిగా గుళ్ళ సంధ్యరాణి క్రీడలు, సంస్కృతిక విభాగం కార్యదర్శులుగా బానోత్ దేవదాస్, నకిరికంటి ఉమా, మహిళ ప్రతినిధిగా నిమ్మలురి ఉషారాణిలు నియామకపాత్రలు స్వీకరించారు. మొత్తం10 స్థానాలకు ఎన్నికలు జరగ్గా కిరణ్ కుమార్ ప్యానెల్ నుండి పోటీచేసిన 9 మంది గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జీ.వి.కే మనోహర్, బాబురావు, ఉటుకురి పురుషోత్తం, పలివేల సాంబశివరావు, ఆర్.విజయ్ కుమార్, లక్కినేని సత్యనారాయణ, రమేష్ కుమార్ మక్కడ్, గాజుల రామ్మూర్తి, అనుబ్రోలు రాంప్రసాద్, భాగం మాధవరావు తదితరులు పాల్గొన్నారు

## హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి

### కరపత్రాల పంపిణీలో మేకల మల్లిబాబు యాదవ్

*కారేపల్లి ఏప్రిల్ 01 ప్రభాతవార్త*

యాదవులు తమ హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ అన్నారు. కారేపల్లి బస్టాండ్ కేంద్రంలో బుధవారం యాదవ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమం డిజైన్ చేయాలని కోరుతూ కరపత్రమును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లీ బాబు యాదవ్ మాట్లాడుతూబీసీ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న యాదవులకు తెలంగాణలో రాజకీయ పదవుల విషయంలో శూన్యంగా ఉన్నామని,మన హక్కులు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. .అఖిల భారత యాదవ మహాసభ,జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ఐదో తారీకున రామకృష్ణ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో జరగబోయే యాదవ్ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు..ఘన చరిత్ర కలిగిన యాదవ కులం రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి పోతున్నామని అన్నారు. రాజకీయంగా తెలంగాణలో దాదాపు 18 శాతం ఉన్న యాదవులకు బీసీ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న తమకు తెలంగాణలో రాజకీయ పదవుల విషయంలో శూన్యంగా ఉన్నామన్నారు. మన హక్కులు సాధించుకోవాలంటే పార్టీలకతీతంగా మన పిల్లల భవిష్యత్తు కొరకు అభివృద్ధి కొరకు ఏకతాటిపై ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని గుర్తు చేశారు.జిల్లాలోని యాదవ సంఘం నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచ్లు,కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,డైరెక్టర్లు,ప్రభుత్వ ఉద్యోగులు,మేధావులు, విద్యార్థులు,సామాజిక కార్యకర్తలు తప్పనిసరిగా భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య,మారబోయిన రాము,డేగల ఉపేందర్,ఇమ్మడి తిరుపతి రావు,ఉప సర్పంచ్ నన్నే బోయిన ఉపేందర్,బచ్చలకూరి నరేష్, జంగ నరేష్,చెవుల లక్ష్మీ ్మనారాయణ,ఇమ్మడి సీత, డేగల సైదులు,రాబోతు నరసింహ,గోసి రమేష్, పాలిక వీరస్వామి,ఎనిక రవి,గడ్డం వెంకటేశ్వర్లు,బోళ్ల రమేష్,కడారి వెంకట్,మేకల కుమార్,గడ్డమీది శ్రీను, తోకల సాయి,మేకల హరీష్,జంగ మధు,ఏర్నాగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### రైతు భరోసా పూర్తిగా ఇవ్వాలి రైతుసంఘం

*కారేపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

మొక్కజొన్న కోతలు పూర్తి అయినా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవటంతో రైతులు అవసరాలు తీర్చుకోవటానికి, అప్పులు కట్టటానికి అరకొర ధరకు పంటను విక్రయించాల్సి వస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు వజ్జా రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి, మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతినటంతో అధికశాతం రైతులు మొక్కజొన్న పంటను సాగుచేశారన్నారు. ప్రభుత్వ ధర రూ.2400 ఉంటే ప్రయివేటు వ్యాపారులు కేవలం రూ.1600 లకు కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో పండిన పంట పెట్టుబడికే సరిపోతుందన్నారు. యాసంగి వరి పంట కోతకు వచ్చిందని వెంటనే మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పైకాన్ని ఎకరం వరకు ఇచ్చిన ప్రభుత్వం తర్వాత ముందుకు సాగటం లేదన్నారు. రభీలో పెట్టుబడికి రైతు భరోసా అసరాగా ఉంటుందని ఆశిస్తే ప్రభుత్వం పైకం విడుదలలో వాయిదాలు పెడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిని ఏ ఒక్క పథకం పూర్తి స్థాయిలో అమలు చేయక పోవటంతో రైతులు అగ్రహంతో ఉన్నారన్నారు. రైతుభరోసా వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రూ.2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, నాయకులు పండగ కొండయ్య, కరపటి సీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, వల్లభినేని మురళి, షేక్ సైదులు, బోజెడ్ల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



## అటవీ భూమిలో చెట్లు నరికి ఎకరాల భూమి కబ్జా?

### అప్రమత్తమైన అటవీశాఖ

*కారేపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో చెట్లను నరికి వేయడమే కాకుండా 8 ఎకరాల భూమి అక్రమంగా కబ్జా కు గురైనట్లుగా తెలుస్తుంది. సమాచారం తెలుసుకున్నటువంటి శాఖ అధికారులు ఆ భూమి పరిరక్షణకే చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.సింగరేణి మండల పరిధిలోని గేటు రేలకాయలపల్లి పంచాయతీ పరిధిలోని రంగురాళ్ల బోడు గ్రామ సమీపంలో సుమారు 8ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రిజర్వు ఫారెస్ట్ నందు పథకం ప్రకారం ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత సంవత్సరం అక్టోబర్ నెలలో. చెట్టు నరికి వేగ బయటపడిన సంబంధిత అటవీ శాఖ గోప్యంగా ఉంచడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పచ్చని చెట్లతో కళకళలాడే ఈ ప్రాంతం నేడు పెద్ద చెట్టు నరికి వేయడంతో నిర్మానుషంగా మారింది. అటవీ భూమి ఆక్రమణకు అడ్డుకునే ప్రయత్నంలో చీమలపాడు సెక్షన్ ఆఫీసర్పై కూడా ఆక్రమణకు పాల్పడ్డ వారు దాడికి పాల్పడడంతో ఫారెస్ట్ అధికా రులు కేసులు కూడా నమోదు చేశారు. అంతటితో ఆగకుండా సెక్షన్ ఆఫీసర్ మారిన అనంతరం సద రు వ్యక్తులు మళ్లీ కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోప ణలు వస్తున్నాయి. ప్రస్తుతం ఇక్కడ విధులు న్వి. ఒకప్పుడు పచ్చని చెట్లతో కళకళలాడిన ఈ ప్రాంతం ఇప్పుడు పూర్తిగా నిర్జీవంగా మారింది. పెద్దపెద్ద చెట్లను నరికివేసి, భూమిని చదును చేయడంతో స్థానికులు ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం అవుతు న్నారు. 8ఎకరాల్లో ఈ తంతు కొద్దిరోజులుగా జరు గుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. ఆటవీశాఖ అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడం గమనార్హం.కబ్జా చేస్తే చర్యలు తప్పవు కిషోర్ కుమార్, సెక్షన్ ఆఫీసర్అటవీ సంపదను కబ్జా చేసినా, చెట్లు నరికి విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని సెక్షన్ ఆఫీసర్ కిషోర్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం రంగురాళ్లబోడు సమీపంలో ఉన్న 8ఎకరాల భూమి అటవీశాఖ ఆధీనంలో ఉందని, ఒకవేళ ఎవరైనా కబ్జాకు ప్రయత్నిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ఇలాంటి ఆక్రమణలకు పాల్పడినవారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. విచారణ చేసి నిజానిజాలు తెలుస్తామని పేర్కొన్నారు.



## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

*కారేపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

నూతన ఆర్థిక సంవత్సరం 202627 గాను ఉపాధి హామీ పనులు అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వేసవి కాలం దృష్ట్య పనికి త్వరగా రావలసి ఉంటుందన్నారు. ఎండ వేడిమికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పని ప్రదేశం లో 4 గంటలు పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతిరోజు కూలీ 307 రూపాయలు లభించేలా కొలతల ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు పని ప్రదేశం లో ఉండవలసిన టెంట్, మంచి నీళ్ళు, ప్రథమ చికిత్స కిట్ మొదలగునవి ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారుఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వార్డ్ సభ్యులు వాంకుడోత్ రమేష్ మేట్ అజ్మీరా సురేష్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు..



## పాలన ప్రగతి ప్రణాళికలో ముచ్చర్ల పాత ఆరోగ్య కేంద్రం పరిశుభ్రం

*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలోని పాత ఆరోగ్య కేంద్రాన్ని బుధ వారం పరిశుభ్రపరిచారు.సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ ఆధ్వర్యంలో పాత ఆరోగ్య కేం ద్రంలో పరిశుభ్రత పనులను నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మూ డ్ మహేందర్,పంచాయతీ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను విజయవంతం చేయండి

### కామేపల్లి ఎంపీడీవో జి.రవీందర్

*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలో గురువారం ఉదయం 10 గంటలకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిగ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీ వో జీ.రవీందర్ బుధవారం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కొరకు సర్పంచ్ ల అధ్యక్షతన పంచాయ తీ కార్యాలయాలలో గ్రామ సభలను స్పె షల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు.రైతు భరోసా, ఇంది రమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్షి ్మ పథకం, సన్న రకం వడ్లు కొనుగోలు, బోనస్, గృహజ్యోతి, కళ్యాణ లక్షి ్మ, కొత్త రేషన్ కార్డులు తదితర పథకాలపై ప్రజలకు సంపూర్ణ అవగాహ న కల్పించడం కొరకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజా పాలన లో ప్రజల భాగస్వామ్యం పెంపు, ప్రభుత్వ పథకాలపై చర్చ, లబ్ధిదారుల అభిప్రాయా ల సేకరణ, గ్రామ అభివృద్ధి అవసరాల గుర్తింపు, గ్రామ సమస్యల గుర్తింపు, పరిష్కారాలపై చర్యలు, పథకాల అమలులో పారదర్శకత పెంపు వంటి అంశాలను గ్రామసభలో వివరించటం తో పాటు చర్చించటం జరుగుతుందన్నారు.మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, లబ్ధిదారులుఅధిక సంఖ్యలో పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.గ్రామసభల నిర్వహణకు సంబం ధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు.సభలు విజయవం తం కోరుతూ ముమ్మరంగా మండల వ్యాప్తంగా ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి, మండల పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్,సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశి వరావు, సర్పంచులు,పంచాయతీ కార్యద ర్శులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

*కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:*

కరీంనగర్ బార్ అసోసియేషన్ కు గత నెల 26న జరిపిన ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గంకు బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ కౌన్సిల్ సభ్యుడు పొన్నం అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేపించారు..వారిలో అసోసియేషన్ అధ్యక్షుడిగా గడ్డం లక్ష ్మణ్, ఉపాధ్యక్షుడిగా బండ శివకుమార్,బొడ్ల గీతారాణి, ప్రధాన కార్యదర్శిగా చంద్రపాటి కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా సుంకే దేవకిషన్,మంగపల్లి అనురాధలు,కోశాధికారిగా బొజ్జ స్వామి,లైబ్రరీ కార్యదర్శిగా బోడపట్ల రాజేష్,స్పోర్ట్స్ కల్చరల్ కార్యదర్శిగా బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ముప్పిడి మదన్ బాబు, సిహెచ్ భూమాచారి, నీరుమల్ల సంధ్యారాణిలు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బెజ్జంకి శ్రీనివాస్, బి శాంతి కుమార్, జి కరుణశ్రీ లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష ్మణ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అందరి సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయ వాదులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.